




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
శుక్రవారం | 23 మే 2025

## శ్రీ హరిహర క్షేత్రంలో వైభవంగా హనుమజ్జయంతి

విశేష పూజలు, అభిషేకం, హోమాలు నిర్వహించిన రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు



8 లో...



8 లో...

## అద్దంకి, కందుకూరు ప్రకాశంలో చేరుస్తాం: మంత్రి గొట్టిపాటి రవికుమార్



5 లో...

## కార్యకర్తలే పార్టీకి ఊపిరి: ఎమ్మెల్యే బిఎన్



8 లో...

## అభయాంజనేయ స్వామికి ఎమ్మెల్యే దామచర్ల పూజలు






## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలం పరిధిలోని ఈపూరు లంక గ్రామంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హనుమాన్ చాలీసా 108 సార్లు పారాయణం చేశారు. అలాగే భక్తులు భజనలు చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అభయాంజనేయ స్వామి టెంపుల్ ప్రతిష్టించి ఐదు సంవత్సరాలు ప్రతి సంవత్సరం ఈపూరు లంక గ్రామంలో అంగరంగ వైభోగంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. భక్తుల కోరిన కోరికలు నెరవేర్చే స్వామిగా ఇక్కడ కొలువై ఉన్నాడు. ఈపూరు లంక గ్రామంతో చుట్టుపక్క గ్రామాల వారు కూడా స్వామివారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

## యోగపై ప్రజలలో అవగాహన కల్పించాలి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారుల సూచన మేరకు గ్రామాలలో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వేమూరు,జంపని సెక్టార్ సూపర్వైజర్ లు అమృతవాణి మాధవి తెలిపారు. వేమూరు మండల పరిధిలోని బలిజేపల్లి,కుచ్చెళ్ళపాడు అంగన్వాడి కేంద్రాల్లో యోగా కార్యక్రమాలు జరిగాయి. సూపర్వైజర్లు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు యోగ పై ప్రజలలో చైతన్యం కల్పించాలని ప్రతి ఒక్కరూ యోగ అభ్యాసంలో పాల్గొనేలా చేయాలని అన్నారు. యోగా వలన ప్రజలకు అనేక ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. ఆరోగ్య రీత్యా యోగ ఎంతో దోహద పడుతుందన్నారు. యోగ కార్యక్రమంలో వృద్ధులు మహిళలు బాలికలు పాల్గొనేలా అంగన్వాడిలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం
### - డాక్టర్ మోసెస్‌కుమార్





బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలు మే 12న నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి అధ్యక్షులు కాలేషా జిల్లా కలెక్టర్‌కు దివ్యాంగుల సమస్యలపై అర్జీ అందించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యలలో ఒకటైన సదరం రీ వెరిఫికేషన్ ప్రక్రియలో భాగంగా సంబంధిత ఆసుపత్రిలో దివ్యాంగులకు అన్ని మౌలిక వసతులు కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు లేనియెడల డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావును పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేశారు. దీనిపై బాపట్ల జిల్లా డిసిహెచ్ఎస్ ఏపీ ఎస్ హచ్ డాక్టర్ ఎన్ మోసెస్ కుమార్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వికలాంగుల పెన్షన్ రీ వెరిఫికేషన్ ప్రక్రియలో దివ్యాంగులకు అన్ని రకాల వసతులు వారు కోరి ఉన్న త్రాగునీరు వీల్ చైర్లు తగు అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేస్తానని కాలేషా కు లిఖితపూర్వకంగా విన్నవించుకున్నారు.

# ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్‌లో చీరాల వాసి మృతి

- 36 ఏళ్లగా మావోయిస్ట్ అగ్ర నేతగా ఉన్న సజ్జా నాగేశ్వరరావు
- మృతదేహాన్ని అప్పగించాలని పోలీసులను ఆశ్రయించిన కుటుంబ సభ్యులు



చీరాల, మేజర్‌న్యూస్: చత్తీస్‌ఘడ్ నారాయణ పూర్ వద్ద జరిగిన ఎన్ కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత సజా నాగేశ్వరరావు మృతితో ఆయన స్వగ్రామం బాపట్ల జిల్లా చీరాలలో విషాదఛాయలు అలముకున్నాయి. నాగేశ్వరావు మృతి వార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు, స్నేహితులు చీరాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని నాగేశ్వరావు మృతికి సంబంధించిన వివరాలు సేకరిస్తున్నారు. చీరాల మండలం జాంధ్రపేట గ్రామానికి చెందిన సజ్జా వెంకట నాగేశ్వరరావు అలియాస్ ఏసన్న 17 ఏళ్ల వయసులో విద్యార్థి దశ నుంచి మావోయిస్టు పార్టీలో చేరారు. అప్పటినుంచి కుటుంబానికి దూరంగా ఉంటూ మావోయిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి ఉద్యమాలు చేస్తూ అంచలంచెలుగా ఎదిగాడు. ప్రస్తుతం అవామ్-ఇ-జంగ్ పత్రిక ఎడిటోరియల్ చీఫ్‌గా బాధ్యతలు సజ్జా నాగేశ్వరరావు నిర్వహిస్తున్నారు. ఇక తన తమ్ముడి మృతదేహానికి స్వగ్రామంలో కుటుంబ సభ్యుల సమక్షంలో అంత్యక్రియలు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించాలని నాగేశ్వరావు సోదరుడు శ్రీనివాసరావు మీడియా ముందు ప్రభుత్వాన్ని కోరారు. మావోయిస్టు పార్టీ మిలిటరీ విభాగంలో అవామ్-ఇ-జంగ్ పత్రిక ఎడిటోరియల్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సజ్జా నాగేశ్వరరావు అలియాస్ రాజన్న అలియాస్ ఏసన్న అలియాస్ నవీన్ గత 36 ఏళ్లుగా విప్లవోద్యమంలో అజ్ఞాత జీవితం గడుపుతున్నారు. బాల గంగాధరరావు, సుబ్బరావమ్మ దంపతులకు రెండవ కుమారుడు అయిన సజ్జా నాగేశ్వరరావు జాంధ్రపేట హైస్కూల్లో విద్యాభ్యాసం, గుంటూరులో పాలిటెక్నిక్ పూర్తి చేసి 80 దశకంలో రాడికల్ విద్యార్థి సంఘం పరిచయంతో విప్లవోద్యమానికి జీవితకాలం కార్య కర్తగా వెళ్లిన నాగేశ్వరరావు అరెస్టు అయ్యి జైలు జీవితం గడిపారు. సోదరి వివాహం కోసం పెరోల్ పై విడుదలైన నాగేశ్వరరావు అజ్ఞాతంలోకి వెళ్లారు. ఇక సోదరుడి మృతదేహాన్ని తమకు అప్పగించాలని నాగేశ్వరావు అన్న శ్రీనివాసరావు ఒకటో పట్టణం పోలీసులు ఆశ్రయించారు. స్వగ్రామంలో బంధువులు స్నేహితుల సమక్షంలో నాగేశ్వరావు అంత్యక్రియలు నిర్వహించాలని భావిస్తున్నట్లు మీడియా ముందు తెలిపారు.

## బుద్ధిష్ట్ డెవలప్మెంట్ సర్క్యూట్‌లో స్థానం కల్పించాలి: రమేష్ రాంజీ




భట్టిప్రోలు,మేజర్ న్యూస్: అమరావతి బుద్ధిష్ట్ డెవలప్మెంట్ సర్క్యూట్‌లో భట్టిప్రోలుకు స్థానం కల్పించాలని ది ఆది ఆంధ్ర నవ బుద్ధిష్ట్ సొసైటీ కార్యదర్శి, న్యాయవాది దోవా రమేష్ రాంజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం భట్టిప్రోలు లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రమేష్ రాంజీ మాట్లాడుతూ ఇటీవల పర్యాటక శాఖ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ 2024-29 పర్యాటక పాలసీలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా బౌద్ధ క్షేత్రాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అమరావతి, విశాఖపట్నం కేంద్రాలుగా బుద్ధిస్ట్ సర్క్యూట్స్ అభివృద్ధి, వాటికి ప్రాచుర్యం కల్పించేందుకు కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారని,సదరు అమరావతి సర్క్యూట్లో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని అమరావతి, గుంటుపల్లి,ఉండవల్లి, నాగార్జున కొండలను కృష్ణా జిల్లా పరిధిలోని ఘంటశాల లను ఉత్తర్వులలో పర్యాటక అభివృద్ధి ప్రదేశాలుగా పేర్కొన్న ప్రభుత్వం అమరావతి నాగార్జున కొండ బౌద్ధ క్షేత్రాల కన్నా పురాతనమైన భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రాన్ని విస్మరించడం శోచనీయమన్నారు. బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి,బాపట్ల జిల్లా పర్యాటక అధికారి నాగిరెడ్డి వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు లు చొరవ తీసుకొని భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రాన్ని,అమరావతి బుద్ధిష్ట్ డెవలప్మెంట్ సర్క్యూట్ లో పొందుపరిచి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరిచేందుకు సత్వరమే పర్యాటక శాఖ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్ళాలని కోరారు. భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రాన్ని పర్యాటకంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పరిచేంతవరకు ది ఆంధ్ర నవ బుద్ధిష్టు సొసైటీ కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. సమావేశంలో సొసైటీ సభ్యులు కర్రా బాబురావు,తురిమెళ్ళ శ్యామ్,నెరసు వెంకటరావునాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఆలయ కమిటీ అధ్యక్షులు అరికట్ల వెంకట నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో దాతల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహించారు. వేద పండితులు ఓరుగంటి పవన్ శర్మ, ఓరుగంటి శ్రీరామ్ శర్మ వేద మంత్రాలతో గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచామృత అభిషేకం, ఆకుపూజ నిర్వహించారు. స్వామి వారు ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన గదులను, రేకుల షెడ్‌ను ప్రారంభించారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల మార్కెట్లో ఫుడ్ సేఫ్టీ ఆధికారుల తఖీలు



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలో పండ్ల దుకాణదారులు ప్రజలు కొనుగోలు చేసే పండ్లలో రసాయనాలు, పలు పౌడర్‌లు వాడి వాటిని మాగ పెట్టి విక్రయిస్తూ ప్రజలు ఆరోగ్యంతో చెలగాటం ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టి అధికారి ప్రణీత్ అన్నారు. గురువారం చీరాలలోని పండ్ల మార్కెట్‌లో ఫుడ్ సేఫ్టి అధికారులు సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు చేశారు. మార్కెట్ సెంటర్‌లో ఉన్న సుమారు 10 హెల్ సేల్, రిటైల్ పండ్ల దుకాణలలో తనిఖీలు నిర్వహించి మామిడి, యాపిల్స్, అరటి, పండ్ల నుండి శాంపిల్స్‌ను సేకరించారు. పండ్లు మాగబెట్టేందుకు ప్రజలకు హాని కలిగించే కెమికల్స్, ఇతర పదార్ధల పౌడర్ వాడుతున్నట్లు గుర్తించామన్నారు. ఈ ఘటనలపై తమకు అందిన సమాచారంతో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి మేలైన పండ్లను కొనుగోలు చేసుకొని అనారోగ్యపాలు కాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచిం చారు. పలు దుకాణలకు నోటీసులు అందజేశారు.

## ఏపీఎస్ ఆర్టీసీ కార్గో పార్సిల్ సర్వీస్ ప్రారంభం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో గల ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో గల మీ సేవ షేక్ యాసిన్ వద్ద కొత్తగా ఏపిఎస్ ఆర్టీసీ కార్గో సర్వీస్‌ను గురువారం డియం నరసింహులు ప్రారంభించారు. ఈ కార్గో పార్సిల్ సర్వీస్‌ను తర్లుపాడు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్ర మంలో టీఐ రమేష్ బాబు, కార్గో బుకింగ్ ఆఫీసర్ భాస్కర్ పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నర్సింగల్ గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు ఆలయ ప్రధాన అర్చకులు రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత 108 బిందెలతో ఆంజనేయ స్వామి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. 108 తమలపాకులతో ఆంజనేయస్వామి విగ్రహానికి పూలదండ వేశారు. ఈ వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు ఆంజనేయ స్వామి ఆలయానికి చేరుకుని పూజా కార్యక్రమాలు చేశారు.



## వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా రామలక్ష్మి, జమీల





భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులుగా భట్టిప్రోలు మండలం లోని భట్టిప్రోలు,ఐలవరం గ్రామాలకు చెందిన ఇరువురు వ్యక్తులు ఎంపికయ్యారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామానికి చెందిన షేక్ జమీల(తెలుగుదేశం) మండలంలోని ఐలవరం గ్రామానికి చెందిన గట్టు రామలక్ష్మి (తెలుగుదేశం)లు ఎంపికైనట్లు ఉత్తర్వులు వెలువడ్డాయి. వీరి ఎంపిక పట్ల మండలంలోని టిడిపి, నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. డైరెక్టర్లుగా ఎంపికైన వీరు ఇరువురు మాట్లాడుతూ తమకు ఈ పదవులు వచ్చేందుకు కృషి చేసిన వేమూరి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా,మాచర్ల నాగరాజు లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 23 మే 2025



# యోగాంధ్ర మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని యోగాంధ్ర-2025 మాసోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహి ంచేలా అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికా రులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణతో కలసి అన్నీ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై జిల్లాలో 'యోగాంధ్ర 2025' మాసోత్సవాల నిర్వహణ ఏర్పాట్లుపై సమీక్షించి, దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని 'యోగాంధ్ర 2025'పై జిల్లాలో విస్తృత అవగాహన కల్పించడంతోపాటు, ముందస్తు ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. నెల రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో ఒక్కొక్క రోజు ఒక్కో జిల్లాలో రాష్ట్రస్థాయి కార్యక్రమం ఉంటుందన్నారు. అందులో భాగంగా జూన్ 18వ తేదీన 5 వేల మంది స్వయం సహాయక సభ్యులతో యోగా కార్యక్రమాన్ని నిర్వహిం చేలా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ప్రతి జిల్లాలో ముఖ్యమైన పర్యాటక కేంద్రాలను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా యోగా కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడం జరిగిందని, అందులో భాగంగా మే 26వ తేదీన మరియు జూన్ 2, 8, 15 తేదీల్లో జిల్లాలోని పర్యాటక ప్రదేశాల్లో కనీసం వేయి మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించేలా చర్యలు చేపట్టాల న్నారు. యోగపై గ్రామ, మండల, జిల్లా స్థాయి పోటీలను నిర్వహించాలని సూచించారు. యోగా శిక్షణ కోసం జిల్లాలోని ప్రజలందరూ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశిం చారు. ప్రజలంతా ఈ నెల రోజులు జరిగే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని, అంతర్జాతీయ యోగా వేడుకలను విజయవంతం చేయాలన్నారు. అందరూ యోగా ఆవశ్య కతను తెలుసుకునేలా అవగాహన పెంచాలన్నారు. ప్రజలు, వివిధ సంస్థలు, మీడియా సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాల న్నారు. అనంతరం వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై తగుసూచనలు జారీ చేశారు. జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో యోగాంధ్ర క్యాంపెయిన్ - 2025'లో చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరిస్తూ, అందు కనుగుణంగా సంబంధిత శాఖల అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఏఆర్ అడిషనల్ ఎస్పి అశోక్ బాబు, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, ఆయుష్ శాఖ ఆర్డిడి పద్మజాతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, యోగా సాధకులు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడుకు తరలిరావాలి: ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పిలుపు



దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పండుగ అయిన మహానాడును జయప్రదం చేయాలని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కడపలో ఈనెల 27, 28, 29వ తేదీల్లో జరిగే మన మహానాడు పండుగలో దర్శి నియోజకవర్గం నుండి అత్యధిక సంఖ్యలో ప్రజానీకం హాజరుకావాలని కోరారు. నేడు మనం జరుపుకుంటున్న మహా నాడుకు ఎంతో ప్రాధాన్యత ఉందని ఆమె వివరించారు. మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న ఈశుభ సంద ర్భంలో అభివృద్ధి ప్రభుత్వంగా, ప్రజా ప్రభుత్వంగా, మంచి ప్రభుత్వంగా ప్రజాదరణ పొందుతున్న ఈ సమయంలో మనం ప్రతి యాట జరుపుకునే మహానాడు ఇప్పుడు జరుపుకోవడం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంద న్నారు. అటు కేంద్రంలో ఇటురాష్ట్రంలో అధికారం ఉన్న సమయంలో ప్రజల అభివృద్ధి కోసం జరిగే ఈ మహానాడులో ప్రతి తెలుగుదేశం కార్యకర్త ఒక సైనికుడై కడపకు తరలిరావాలని డాక్టర్ లక్ష్మీ పిలుపునిచ్చారు. కడపలో జరుగు తున్న మహానాడులో రక్తదాన శిబిర కమిటీలో ఒక డాక్టర్ గా తనను ఎంపిక చేయడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబుకి ప్రత్యేకంగా డాక్టర్ లక్ష్మీ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పజెప్పిన ఈ బాధ్యతను నిర్వర్తి స్తానని ఆమె తెలిపారు. అయితే మండుతున్న ఎండలు వర్షాలు వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు కొన్ని జాగ్రత్తలు పాటిస్తూ వస్తువులు ఆహారం పట్ల మెలకువలతో ఉండి జాగ్రత్తగా ఆరోగ్యంగా ప్రజలు హాజరై ఎలాంటి ఇబ్బందులు లేకుండా మనం తెలుగుదేశం వాలంటీర్ల నాయకుల సహకారంతో నడవాలని డాక్టర్ లక్ష్మీ ఈ సందర్భంగా ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

# నేడు ఒంగోలులో ప్రకాశం జిల్లా మహానాడు

## టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా మహానాడు కార్యక్రమాన్ని నేడు సాయంత్రం 3 గంటలకు ఒంగోలులోని బృందవ నం ఫంక్షన్ హాల్ నందు నిర్వహించ డం జరుగుతుందని ప్రకాశం జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమా నికి జిల్లా ఇన్చార్జి మంత్రి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవా దాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని, అలాగే ఒంగోలు పార్లమెంట్ సభ్యులు, ప్రకాశం జిల్లా నియోజవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్చార్జులు, ఎమ్మెల్సీ, నామినేటెడ్ హెూదాలో ఉన్న చైర్మన్లు, డైరెక్టర్లు జిల్లా మహానాడు కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. నగరంలో జరగనున్న ప్రకాశం జిల్లా మహానాడు సభా కార్యక్రమానికి ప్రకాశం జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ఎన్టీఆర్ అభిమానులు అందరూ పెద్ద ఎత్తున తరలి వచ్చి ప్రకాశం జిల్లా మహానాడు సభను విజయవంతం చేయాలని కోరారు.

# ప్రజా నివాస గ్రామాలు సుందరంగా తీర్చిదిద్దాలి: కలెక్టర్





సూర్యా ప్రతినిధి బాపట్ల: ప్రజలు నివాస ముండే గ్రామాలను అధికారులు సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జై వెంకట మురళి తెలిపారు. పంచాయతీ శాఖలో చెత్త సంపద కేంద్రాల నిర్వహణ, గ్రామాల పరిశుభ్రతపై స్థానిక సాయిరాం గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో గురువారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉండాల్సిన బాధ్యత పంచాయితీ అధికారులపై ఉందని, చెత్తదిప్పలు దుర్గంధం వెదజల్లుతున్న గ్రామా లను స్వచ్ఛంగా చేయాలన్నారు, జూన్ 21 వరకు సమయం ఇస్తానన్నారు. గ్రామాలలో పర్యటించి చెత్త కనిపిస్తే బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, నేటి నుండి గ్రామసభలు నిర్వహించాలన్నారు. పరిశు భ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజల ఆయుష్షు తగ్గిపో తున్న పంచాయతీ శాఖకు పట్టడం లేదన్నారు. గ్రామ సభల్లో తడి చెత్త పొడి చెత్త వేరుపరిచేలా అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛభారత్ స్వచ్ఛఆంధ్ర మిషన్ కింద అవసరమైన యంత్రాలు చెత్త సేకరించే ట్రై సైకిళ్లను కొనుగోలు చేయాలన్నారు. చెత్త సంపద కేంద్రాల నిర్వహణకు 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించుకోవాలన్నారు. సమిష్టి కృషితోనే గ్రామాలు సుందరంగా మారుతాయి అన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని తెలిపారు. మురుగునీటి వ్యవస్థ నిర్వహణ సరిగా లేక వచ్చే నష్టాలను అధికారులు గుర్తించాలన్నారు. మురుగునీటి కాలవలను ఎప్పటికప్పుడు కూడిక తీసి దిగువకు మురుగునీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లకు రిట్రో ఫిటింగ్ విధానం అమలు చేయాలన్నారు. తాగునీరు కలుషితం అయితే డయేరియా అంటువ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదులను పూర్తిగా పరిష్కరించు ప్రజల ఇబ్బందులు తొలగించాల న్నారు. ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయా నికి సౌర్య విద్యుత్ వినియోగించుకోవడానికి యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనం తరం జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ చెత్త సంపద కేంద్రాలు సమర్థం గా నిర్వహిం చాలని తెలిపారు. జిల్లాలో 409 పంచాయ తీలకు 367 పంచాయతీలో చెత్త సంపద కేంద్రాలు ఉన్నాయన్నారు. 88 పంచా యతీల్లో షెడ్లు లేవన్నారు, 43 చెత్త సంపద కేంద్రాలకు నీటి సౌకర్యం లేదని,73 కేంద్రా ల్లో విద్యుత్ సౌకర్యం లేదని, 23 కేంద్రాలకు రహదారులు లేవని, 17 పంచాయితీల్లో చెత్తబుట్టలు పంపిణీ చేయలేదని తెలిపారు. 1673 క్లాప్ మిత్రులు కావాల్సి ఉండగా ప్రస్తుతం 1344 మంది పనిచేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వైఎస్ షర్మిల అక్రమ అరెస్టు అప్రజాస్వామ్యం : బిఆర్ గౌస్



ఒంగోలు, మేజర్‌న్యూస్: విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల పక్షాన పోరాడుతూ స్టీల్ ప్లాంట్ నుండి తీసివేయబడ్డ వేల మంది ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ వారి పక్షాన ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్నటువంటి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి నిరాహార దీక్షను భగ్నం చేసి కూటమి ప్రభుత్వం తమ చేతకానితనాన్ని నిరూపించుకుందని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్ గౌస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయంలో స్థాపించబడి, కోట్ల రూపాయల లాభాలతో నడపబడి ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించినటువంటి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వం ఒకపక్క అమ్మి వేస్తూ, అదే సమయంలో ప్లాంట్‌లో పని చేసినటువంటి వేల మంది నిరుద్యోగులను అన్యాయంగా తొలగిస్తుంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలను అడ్డుకోలేక ప్రధానమంత్రి మోడీ చేతిలో కీలుబొమ్మగా మారిందన్నారు. రాష్ట్రంలో నిరసన తెలియజేసే హక్కును కూడా కూటమి ప్రభుత్వం కాలరాస్తుందని అన్నారు. చేతనైతే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం కాకుండా కాపాడాలని హితవు పలికారు.

# పొగాకు రైతులకు అండగా ఉండేందుకు వస్తున్న మాజీ సీఎం జగన్




పొదిలి, మేజర్ న్యూస్: ఆరుగాలం కష్టపడి, వేలకు వేలు ఖర్చుపెట్టి, ఇంటిల్ల పాది కష్టపడి పండించిన పొగాకు పంటకు గిట్టుబాటు ధర కనిపించకపోవడంతో పొగాకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఈ నేపథ్యంలో పొగాకు రైతులకు అండగా ఉండి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాల నే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈనెల 28వ తేదీన పొగాకు బోర్డును సందర్శిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను గురువారం పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వర రావు, దర్శి ఎమ్మెల్యే, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ ,మార్కాపురం యువ నాయకులు అన్నా కృష్ణ చైతన్య ,కనిగిరి ఇంఛార్జి దద్దాల నారాయణ ,రాష్ట్ర కార్యదర్శి కె వి రమణా రెడ్డిలు పరిశీలించారు.

# జిల్లాల పునర్వ్యవస్థీకరణలో అద్దంకి, కందుకూరు ప్రకాశంలో చేరుస్తాం

- ఐదేళ్ల అధికారంతో రాష్ట్రం ఇరవై ఏళ్లు వెనక్కు వెళ్లింది.
- నియోజకవర్గ మహానాడులో మాట్లాడిన మంత్రి గొట్టిపాటి
- పేదరికం లేని రాష్ట్రంగా తీర్చి దిద్దడమే ప్రభుత్వం లక్ష్యం: బాపట్ల ఎంపి తెన్నేటి







అద్దంకి, మేజర్‌న్యూస్: జిల్లాల పునర్ వ్యవస్థీకరణ సమయంలో అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలను ప్రకాశంలో చేరుస్తామని రాష్ట్ర విద్యుత్తు శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నాగులపాడు రోడ్డు లోని కామేపల్లి కళ్యాణమండపం వద్ద నియోజకవర్గ స్థాయిలో మహానాడు గురువారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగినేని రామకృష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ ఒక్క అవకాశం అంటూ ఓట్లు వేయించుకున్న వైకాపా నేతలు రాష్ట్రాన్ని రెండు దశాబ్దాల పాటు వెనుక్క నెట్టారన్నారు. రాబోయే రోజుల్లో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి పథకాలను అమలు చేయనున్నట్లు చెప్పారు. వైకాపా సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను తెదేపా నేతలు తిప్పి కొట్టాలన్నారు. ఏడాది గడవక ముందే పింఛన్ పెంపు,ఏడాదికి మూడు ఉచిత సిలెండర్లు, పట్టాదారు పాస్పుస్తకాలపై నేతల చిత్రాలను తొలగించామని, భూహక్కు చట్టాన్ని రద్దు చేసినట్లు గుర్తు చేశారు. నదుల అనుసంధానం చేయడం. ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే బృహత్తర బాధ్యతను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొనసాగిస్తున్నారన్నారు. పల్నాడు జిల్లాలో కార్యకర్త కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చిన చరిత్ర తెదేపాకే దక్కుతుందన్నారు. తెదేపాను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనికి అనుగుణంగా నియోజకవర్గం లోని అన్ని గ్రామ కమిటీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. పింఛన్ల పెంపు, గుండ్లకమ్మ గేట్ల బిగింపు, రహదారుల మరమ్మతులు, ముఖ్యమంత్రి సహాయనిధి. వంటి పథకాల గురించి వివరించారు. పేదరికం లేని రాష్ట్రంగా తీర్చి దిద్దడమే ప్రభుత్వ లక్ష్యం – ఎంపీ తెన్నేటి పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, మార్గదర్శకులను గుర్తించడం, వారి ద్వారా పీ 4 విధానాన్ని అమలు చేస్తున్నారని ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రూ. ఆరు లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, రూ. 45 లక్షల మందికి ఉపాధి అవకాశాలు దొరికాయన్నారు. అంతర్జాతీయస్థాయిలోనే తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన వ్యక్తి దివంగత ఎన్టీరామారావు అని కొనియాడారు. బాపట్ల పార్లమెంటు న్యాయవిభాగం అధ్యక్షులు బత్తుల రామకోటయ్య మాట్లాడుతూ మహానాడు పేరుతో కడపలో నిర్వహించ తలపెట్టిన "తెదేపా ఆపరేషన్' సింధూర్ ను కార్యకర్తలు విజయవంతం చేయాలన్నారు. సామాజిక న్యాయానికి పర్యాయపదం తెదేపా అంటూ గుర్తు చేశారు. మండల, పట్టణ పార్టీ నేతలు మాట్లాడారు. ముందుగా పార్టీజెండాను ఎస్సీ విభాగం ప్రతినిధి మనోహరమ్మ ఎగురవేశారు.



## ముద్రాలోన్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రూరల్ టీడీపీ క్యాంపు కార్యాలయంలో ముద్ర లోన్ బెనిఫిషరీ చెక్కులను ఎమ్మెల్యే మాలకొండ చేతుల మీదగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా 66 మందికి రూ.96,75,000లను అందజేశారు. శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసే రుణాల ద్వారా ఉపాధిని పొంది ప్రజలు ఆర్థిక అభివృద్ధికి బాటలు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హ్యాండ్లూమ్స్ ఏడి నాగమల్లేశ్వరరావు, బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్, ఏపిఎం మధు, ఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వీరభద్రయ్య, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో గొట్టిపాటి లక్ష్మీ




దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని వి.వి.పురం పడమటి వెంకటాపురం గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తల ఇంట జరుగుతున్న వివాహ వేడుకలో దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరుల తల్లిదండ్రులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోడీ ఆంజనేయులు మాజీ మండల అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు, తౌహిద్, తోట వెంకటేశ్వర్లు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కదిరి బాబురావు తనయుడికి మాస్టర్స్ డిగ్రీ ప్రదానం



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కుమారుడు భువనేష్ యునైటెడ్ స్టేట్స్‌లోని న్యూజెర్సీలోని హెూబోకెన్‌లో ఉన్న ఒక ప్రముఖ ప్రైవేట్ పరిశోధనా విశ్వవిద్యాలయం స్టీవెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి పట్టభద్రుడయ్యాడు. ఇంజనీరింగ్, సైన్స్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ డిగ్రీని పొందాడు. బుధవారం ఈ సంస్థ 153వ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని న్యూజెర్సీలోని హెూల్మ్‌డెల్‌లోని పిఎన్‌సి బ్యాంక్ ఆర్ట్స్ సెంటర్‌లో గ్రాడ్యుయేషన్ వేడుక జరిగింది. స్టీవెన్స్ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షుడు డాక్టర్ నారిమన్ ఫర్వార్డిన్ ఈ డిగ్రీలను అధికారికంగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్యెల్యే కదిరి బాబురావు కుటుంబ సభ్యులు పాల్గొని మాస్టర్స్ డిగ్రీ పట్టా అందుకున్న తమ కుమారుడు భువనేష్‌ను అభినందించారు.




## ఫిడర్ బ్రేకర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కొండయ్య

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పందిళ్లపల్లి విద్యుత్ ఉపకేంద్రంలో కొత్తగా నిర్మించిన ఫీడర్ బ్రేకర్‌ను చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ పందిళ్లపల్లి విద్యుత్ ఉపకేంద్రంలో గత కొంత కాలంగా పనిచేయనటువంటి ఫీడర్ బ్రేకర్ స్థానంలో నూతన ఫీడర్ బ్రేకర్ ను 11 లక్షల రూపాయలతో నిర్మించి గురువారం ప్రారంభించారు. బ్రేకర్ పాడైపోవడం వల్ల పందిళ్ళపల్లి గ్రామమునకు రామన్నపేట విద్యుత్ ఉపకేంద్రం నుంచి విద్యుత్ సరఫరా చేయడం జరిగిందది. పందిళ్ళపల్లి గ్రామ ప్రజలకు విద్యుత్ సరఫరా లో హెచ్చుతగ్గులు ఎక్కువగా ఉండేవని ఈ సమస్యను మా దృష్టికి తెచ్చిన వెంటనే విద్యుత్ పై అధికారులతో మాట్లాడి మూడు రోజుల్లోనే నూతన బ్రేకర్‌ను శాంక్షన్ చేపించడంతో పాటు విద్యుత్ ఉపకేంద్రం నందు బ్రేకర్‌ను ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా చీరాల నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారులకు దాదాపు 16 వేల మందికి సోలార్ ప్యానల్స్‌ను రాష్ట్ర ప్రభుత్వమే ఉచితంగా నిర్మించడం జరుగుతుందని తెలిపారు. చీరాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే జాన్ థామస్ మాట్లాడుతూ పీఎం సూర్యాఘర్ యోజన స్కీంలో భాగంగా ప్రతి ఒక్కరు తమ తమ రూఫ్ టాప్ మీద సోలార్ ప్యానల్స్ ను నిర్మించి స్వయంగా వారే విద్యుత్ ఉత్పత్తి చేసుకొనవచ్చునని, ఉత్పత్తి చేసుకొని వారి వారి విద్యుత్ బిల్లును వీలైనంత తగ్గించుకొనవచ్చునని, దీనికి గాను సెంట్రల్ గవర్నమెంట్ సబ్సిడీ రూపంలో ఒక కిలో వాట్ కి 30 వేల రూపాయలు రెండు కిలోవాట్లకు 60 వేల రూపాయలు మూడు కిలోవాట్లకు, ఆ పైన బిగించుకునే వారికి 78 వేల రూపాయలు సబ్సిడీ రూపంలో అందించబడుతుంది. ఈ కార్యక్రమంలో చీరాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.జాన్ థామస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.శ్రీనివాసరావు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.భాస్కరరావు, విద్యుత్ సిబ్బంది, పందిళ్ళపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పేదలకు సహాయం చేయడం హర్షణీయం

- సీఎస్ఆర్ నిధులతో లబ్ధిదారులకు 150 తోపుడుబళ్లు
- సమాజ సేవకు దాతలు ముందుకు రావాలి
- సీఎంఆర్‌ఎఫ్ ఆసరాతో బాధితులకు ఊరట
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్





అద్దంకి, మేజర్‌న్యూస్: పేదలకు సహాయం చేయడానికి సీఎస్ఆర్ నిధులతో ముందుకు రావడం హర్షనీయమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అద్దంకిలో గురువారం జరిగిన మినీ మహానాడు కార్యక్రమం సందర్భంగా సుమారు 150 మంది లబ్ధిదారులకు మంత్రి గొట్టిపాటి చిరు వ్యాపారులకు తోపుడు బళ్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సమాజ సేవకు దాతలు మరింత మంది ముందుకు రావాలని అభిలషించారు. అన్ని సమయాల్లో.. ప్రభుత్వ సహాయం అందకపోవచ్చుని, అటువంటి సమయాల్లో దాతలు చేసే సహాయం ఎంతో విలువైనదన్నారు. ఆపన్నులను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన పలు కంపెనీలు, ఎన్జీఓలు, ప్రముఖులకు ఆయన ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. సింథైట్ కంపెనీ సహకారంతో సీఎస్ఆర్ నిధులతో 112 మందికి, గ్రీన్ కో గ్రూప్ సహకారంతో మరో 38 మందికి తోపుడు బళ్లు అందించామన్నారు. మిగిలిన వారికి కూడా వచ్చే నెలలో అందిస్తామని వెల్లడించారు. అదే విధంగా దాతల సహాయంతో ఇప్పటికే 40 త్రిచక్ర మోటారు వాహనాలు అందించామని తెలిపారు. అద్దంకి నియోజకవర్గ పరిధి లోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ చేశామని తెలిపారు. జూన్, జులై నెలలో మరో 100 మందికి పైగా విద్యార్థినులకు సైకిళ్లను ఉచితంగా అందించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

### గౌరవంగా బతికేందుకు....

దాతల సహాయంతో తోపుడు బళ్లు, త్రిచక్ర మోటారు వాహనాలు వంటి సహాయం పొందిన పలువురు పేదలకు ఆర్థిక చేయూత లభించినట్లవుతుందని మంత్రి గొట్టిపాటి అభిప్రాయం వ్యక్తం చేశారు. వారంతా తమ కాళ్లపై తామే నిలబడి సమాజంలో ఇతరులతో సమానంగా గౌరవంగా బతికే అవకాశం లభిస్తుందని తెలిపారు. సీఎస్ఆర్ నిధులతో పేదలను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన సింథైట్, గ్రీన్ కో గ్రూప్ ప్రతినిధులను మంత్రి గొట్టిపాటి ప్రత్యేకంగా అభినందించారు. బాపట్ల, రేపల్లె ప్రాంతాల్లో తుపాను సమయాల్లో సుమారు రూ.1.20 కోట్లతో 300 కుటుంబాలకు బియ్యం, కందిపప్పు వంటి నిత్యావసరాలను సింథైట్ కంపెనీ సమకూర్చిందని చెప్పారు. అదే విధంగా కమ్యూనిటీ హాళ్లు, బస్ షెల్టర్లనూ వివిధ కంపెనీల సహకారంతో సీఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. రూ.5 కోట్ల విద్యుత్ శాఖ సీఎస్ఆర్ నిధులతో నియోజకవర్గ పరిధిలో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాన్ని చేపట్టామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీ కృష్ణ ప్రసాద్, అధిక సంఖ్యలో కార్యకర్తలు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ...

నియోజకవర్గంలో దాదాపు 100 మందికిపైగా ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్‌ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వివిధ రకాల అనారోగ్యంతో బాధపడుతున్న ఎంతో మంది ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఊరట పొందుతు న్నారని తెలిపారు. వంద మం దికి 60.55 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.





# కార్యకర్తలే పార్టీకి ఊపిరి

పార్టీ కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తకు న్యాయం చేస్తా

సమన్వయంతో కార్యకర్తలు పని చేయాలి

భవిష్యత్తులో కూడా టిడిపి గెలుపు ఎంతో అవసరం

నా రాజకీయ జీవితం ఎంతో సంతృప్తిని ఇచ్చింది

ప్రజల్లో మంచి పేరు తెచ్చుకునేందుకే నా తపన

సంతనూతలపాడు మినీ మహానాడులో ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్: కార్యకర్తలే పార్టీకి ఊపిరి, పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతీ కార్యకర్తకు తాను అండగా ఉంటానని సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్ అన్నారు. గురువారం నగర పరిధిలోని త్రోవగుంట దగ్గర విష్ణు ప్రియ కన్వెన్షన్ హాల్లో మినీ మహానాడు పండుగ వాతావరణంలో జరిగింది. ఎమ్మెల్యే బీఎన్ అధ్యక్షతన జరిగిన మినీ మహా నాడులో పార్లమెంట్ సభ్యులు తేనెటి కృష్ణ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే బాచిన గరటయ్య, నియోజకవర్గ పరిశీలకులు చౌట శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు, పార్లమెంట్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరైయ్యారు. జరిగిన సభలో ఎమ్మెల్యే బీఎన్ మాట్లాడుతూ తెలుగు వారి గుండె చప్పుడు తెలుగు దేశం పార్టీ అన్నారు. కార్యకర్త కష్టఫలమే నేడు ఎన్డీయే కూటమి ఘన విజయం అన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతీ ఒక్క కార్యకర్తకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అద్భుత పరిపాలన అందిస్తున్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఎన్డీయే కూటమి అధికారంలోనే ఉండాలన్నారు. ఆ విధంగా కార్యకర్తలు కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ జీవితం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. నేను మాటిస్తే తప్పే మనిషిని కాదు. అందుకే తక్కువ మాట్లాడుతా, ఎక్కువ పని చేస్తానని పేర్కొన్నారు. ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలన్నదే నా తపన అని అన్నారు. భవిష్యత్తులో కూడా పార్టీ కోసం కార్యకర్తలు సైనికుల్లా ఉండాల్సిన బాధ్యత ఉందన్నారు. పార్లమెంట్ సభ్యులు తేనెటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పార్టీకి కార్యక్తలే బలం,శక్తి అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో తెలుగుదేశంపార్టీని నిలుపుకోవాలవాలని పిలుపునిచ్చారు. ప్రతీ సంవత్సరం నిర్వహిస్తున్న మహానాడు చరిత్రలో నిలిచిపోయేలా అద్భుతంగా నిర్వహణ జరుగతుం దని, ఈ ఏడాది కూడా అలానే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, ముఖ్య నేతలు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జీవవైవిధ్యం రక్షణతోనే జీవరాసుల మనుగడ సాధ్యం

### – మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

కనిగిరి, మేజర్‌న్యూస్: జీవవైవిధ్యం రక్షణతోనే జీవరాసుల మనుగడ సాధ్యమని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి శాఖ గ్రంథాలయం నందు గురువారం ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య మండలి, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ జీవవైవిధ్యం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జీవవైవిధ్యం మానవ మనుగడకు అత్యంత అవసరమైనందున ప్రతిఒక్కరూ ప్రకృతి వనరుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మొక్కలు, జంతువులు, నీటి సంరక్షణ తదితర ప్రకృతి వనరులను కాపాడుకుంటూ జీవవనరులను స్థిరమైన పద్ధతిలో వినియోగించుకునేలా విద్యార్థులకు చైతన్యం కల్పించారు. వ్యవసాయంలో రసాయనకి ఎరువులు వాడకాన్ని తగ్గించాలని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. జెవివి జాతీయ నాయకులు గయాజ్ గేయ రూపంలో చెట్లపై అవగాహన కలిగించారు. అనంతరం గ్రంథాలయంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రంధ పాలకులు షరీఫ్, జీవవైవిధ్యం మండలి సభ్యులు, పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని రామాలయాలలో, ఆంజనేయ స్వామి దేవాలయాలలో భక్తిశ్రద్ధలతోటి కనుల పండుగ హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. మండల కేంద్రం పంగులూరులోని మఠం వద్ద వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతోటి స్వామివారి చిత్రపటం, జెండా ఊరేగింపుగా గ్రామ ఉత్సవం జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారికి హారతులు కానుకలు ఇచ్చి వారి భక్తిని చాటుకున్నారు. హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈశ్వరి మాత పీఠాధిపతి శ్రీనివాసాచారి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యనిర్వహకుడు చేబ్రోలు రవిచంద్ర ఆచారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. భక్తులందరికి తీర్థప్రసాదాలు అందజేశారు. హనుమాన్ జయంతి ఉత్సవంలో సింగరకొండ అన్నదాన సంఘ అధ్యక్షులు దంతనాల కనక రత్నాచారి, పూసపాటి సాంబశివరావు, అన్నదాన సత్రం కోశాధికారి పూసపాటి కోటేశ్వరావు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ విశ్వబ్రాహ్మణ కమిటీ సభ్యులు పూజారి ఓంకార్ శర్మ, కోటపాటి శ్రీనివాసచారి, కోటపాటి నరేష్‌కుమార్, కందుకూరి మల్లికార్జున చారి, బాచిన శేషగిరి, గోరంట్ల నరసింహారావు పాల్గొన్నారు.

# డోర్ నంబర్లు వేయిస్తాం :డిఆర్వో చిన్న ఓబులేసు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసి అధ్యక్షతన ఆయన కార్యాలయంలో రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో ఓబులేసు మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతినెల జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మీటింగ్ జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి ఒక్క ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని, అనుసంధానం చేసుకోనివారు ఓటును కోల్పోతారని కనుక ఆధార్ అనుసంధానం చేసుకోవాలని కోరారు. జిల్లాలోని పోలింగ్ స్టేషన్లు సరిగ్గా ఉన్నది లేనిది గుర్తించటం జరుగుతుందని తెలిపారు,పొలిటికల్ పార్టీల సభ్యులు పోయిన సమావేశం అడిగిన ప్రశ్నలకు ఈ రోజు సమాధానం చెప్పడం జరిగింది. చనిపోయిన వారి ఓట్లు తెలపాలని, వారి ఓట్లు తొలిగించటానికి ప్రజల సహకరించాలని కోరారు. వైసీపీ దామరాజు క్రాంతికుమార్ మాట్లాడుతూ ఒంగోలు నగరం తో పాటు జిల్లాలోని మున్సిపాలిటీలలో, నగర పంచాయతీలలో డోర్ నెంబర్ లేకపోవడం వలన కొత్తగా ఓట్లు చేర్చుకోవడానికి ఓటర్లు ఇబ్బంది పడుతున్నారని వెంటనే డోర్ నంబర్లు వేయించాలని కోరటం జరిగింది. మున్సిపల్ కమిషనర్లకు చెప్పి డోర్ నంబర్లు వేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా అధికారులు వచ్చారు. కనిగిరి ఆర్డీవో ఎం. కేశవర్ధనరెడ్డి, స్పెషల్ డిప్యుటీ కలెక్టర్లు, ఎం. వెంకట శివ రామిరెడ్డి, ఎస్. జాన్సన్, బ్రాహయ్య, మంజునాథ్ రెడ్డి, ఎం.వి సత్యనారాయణ, ఒంగోలు ఆర్డీవో లక్ష్మిప్రసన్న, ఒంగోలు మునిసిపల్ కమిషనర్ జిల్లా ఎలక్షన్ సెల్ సూపరంటెండ్ రాజ్యలక్ష్మి, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు వైసీపీ దామరాజు క్రాంతికుమార్, జిల్లా ఎలక్షన్ సెల్ రీప్రజెటీటివ్ కాంగ్రెస్ ఎస్‌కె రసూల్, టీడీపీ వెంకటరావు, జనసేన రమేష్, తహశీల్దార్లు, ఎన్నికల అధికార్లు రాజశేఖర్ రెడ్డి, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# యోగాపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రజలు పాల్గొనేలా చూడాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో నిర్వహించబోతున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం, యోగా వలన కలిగే ఉపయోగాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణతో కలిసి ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో గురువారం ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సంతోషం, ఆరోగ్యకరమైన సమాజం ఆవిష్కృతమయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిన నేపథ్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం చరిత్రలో నిలిచిపోయే స్థాయిలో నిర్వహించేందుకు చేపడుతున్న చర్యలను వివరించారు. ఈ దిశగా గ్రామస్థాయిలోనూ అవసరమైన ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని కలెక్టర్ చేశారు. గ్రామస్థాయిలో ప్రధానమైన స్థలాల్లో వాల్ పెయింటింగ్స్, తదితర రూపాలలో ప్రజలకు అవగాహన కల్పించి ఈ యోగా దినోత్సవంలో విస్తృతంగా పాల్గొనేలా చూడాలని చెప్పారు. ఈ దిశగా ప్రజలు రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలన్నారు. జిల్లాలో కనీసం 10లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జూన్ 21 లోగా వివిధ రూపాలలో నిర్వహించే పోటీలలోనూ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డి.ఎం.హెచ్.ఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో చిరంజీవి, ఆయూష్ శాఖ ఆర్‌డిడి డా. పద్మజాతి, డాక్టర్ భీమ్ నాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.






# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి మహోత్సవాలు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: శ్రీ హనుమజ్జయంతి మహోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామాలలో గురువారం హనుమజ్జయంతి మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో నున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి ఉదయం సహస్రనామాలతో ఆకు పూజ, భజన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాలను స్వర్గీయ వనమా హనుమాన్ దాసు శిష్యులు, శ్రీ వెంకటేశ్వర భజన సమాజం సభ్యులు నిర్వహించి అన్న ప్రసాద వితరణ గావించారు ఈ కార్యక్రమాలను ఆత్మూరి సూర్యప్రకాశరావు (మురళి)తదితర సభ్యులు పర్యవేక్షించారు.శ్రీ వాసవి అమ్మవారి దేవస్థానం ఆవరణలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి జయంతోత్సవం సందర్భంగా సాయంత్రం కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కళ్యాణ పూజలో ఆత్మూరి వాలేశ్వరరావు-భవాని దంపతులు పూజలు నిర్వహించారు.ఉత్సవ ప్రసాదాన్ని మద్దుల యజ్ఞనారాయణ-లక్ష్మీ పద్మజలు సమకూర్చారు.ఈ కార్యక్రమాలను దేవస్థాన కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా తదితరులు పర్యవేక్షించారు. అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయం వద్ద నున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 1000 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు.స్థానిక బస్టాండ్ సెంటర్లో నున్న ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ గావించారు. అదేవిధంగా మండల పరిధిలోని పలు ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయాలలో పూజలు నిర్వహించారు.






## రాతిముఖ మండప నిర్మాణానికి దాతల విరాళాలు

అద్దంకి , మేజర్న్యూస్: తింగర కొండ ప్రసన్నాంజనేయ స్వామి రాతి ముఖమడపం నిర్మాణానికి దాతలు విరాళాలను విరివిగా అందిస్తున్నారు. పంగులూరు మండలం కశ్యాపురం గ్రామానికి చెందిన మక్కెన వెంకటరత్నం చింపిరయ్య జ్ఞాపకార్థం మక్కెన నాగబ్రహ్మం రాతి ముఖమండపం నిర్మాణమునకు రూ 1,01,116/- విరాళంగా ఇచ్చారు. కాకాని హరిబాబు ధర్మపత్ని సీతమ్మ స్వామివారి రాతి ముఖమండపం నిర్మాణమునకు రూ






1,11,116/- విరాళంగా అందించారు. అద్దంకి వాస్తవ్యులు బండారు వెంకటప్పయ్య జ్ఞాపకార్థం ధర్మపత్ని వెంకట రామానుజమ్మ స్వామివారి రాతి ముఖమండపం నిర్మాణమునకు రూ 1,01,116/- విరాళంగా ఇచ్చారు. అద్దంకి వాస్తవ్యులు తంగా రజినీకుమార్ జ్ఞాపకార్థం ధర్మపత్ని పద్మజా నాయుడు స్వామివారి రాతి ముఖమండపం నిర్మాణమునకు రూ 1,01,116/- విరాళంగా అందించారు. అద్దంకి వాస్తవ్యులు రాచమల్లి మోహన్ కృష్ణ ధర్మపత్ని మనసాసాయిమహాలక్ష్మి స్వామివారి రాతి ముఖమండపం నిర్మాణమునకు రూ 1,00,000/- విరాళంగా అందించారు. అద్దంకి వాస్తవ్యులు చెన్నుపాటి రామాంజినేయులు ధర్మపత్ని రత్నకుమారి మారుతి భవన్ రూము నకు అవసరమైన ఏసీ, గీజర్, మంచం వగైరా విరాళముగా అందించారు. ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడు చేతుల మీదుగా దాతలకు స్వామివారి ప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు.





## వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్న్యూస్: హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం హనుమజ్జయంతి వేడుకలను మండలంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని సి.నాగులవరం వీరభద్ర సమేత ఆంజనేయస్వామి దేవస్థానం, సిఎస్పురం హైస్కూలు సమీపంలో అభయాంజనేయస్వామి దేవస్థానం, కోవిలంపాడు ఆంజనేయస్వామి విగ్రహాలవద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. సి.నాగులవరంలోని వీరభద్ర సమేత ఆంజనేయస్వామి దేవస్థానం నందు ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకం సింధూర అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారిని ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణచేసి తమలపాకు పూజలు ఇతర పూజలు చేసి అనంతరం నైవేద్యం సమర్పిం చారు. ఈసందర్భంగా పామూరు, సిఎస్ పురం మండలాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కుబడులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా చింతపూడు సర్పంచ్ ముప్పాళ్ల సరోజనమ్మ వసంతరాజు అధ్వర్యంలో భక్తులకు భోజన వితరణ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా సిఎస్ పురం హైస్కూలు సమీపంలో అభయాంజనేయస్వామి దేవస్థానం, కోవిలంపాడు ఆంజనేయస్వామి విగ్రహాలవద్ద ఉదయం పంచామృత అభిషేకం పూజలుచేసి అలంకరణ చేసి పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం దేవస్థానంల పరిధిలో ఆంజనేయస్వామి గ్రామోత్సవాలు వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ మేళాతాళాలు బాణసంచా పేలుళ్లమధ్య భక్తుల ఆంజనేయ నామస్మరణతో ఆయా గ్రామాల్లో వైభవంగా నిర్వహించారు.

## 25న విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు



దర్శి, మేజర్న్యూస్: మండలంలోని దర్శి బంగారమ్మ బావి గుడి దగ్గర గల శ్రీ బ్రహ్మం గారి దేవస్థానం ప్రాంగణంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఈ సంవత్సరం పదవ తరగతి ఇంటర్మీడియట్ ఐఐటీ నీట్, ఐ ఐఐటి, నీట్ ద్వారా యం.బి.బి.ఎస్లో సీట్స్ పొందిన విద్యార్థులలో అత్యధిక మార్కులు సాధించిన విశ్వబ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులకు 25న దర్శిలో లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మండపంలో అభినందన, ప్రతిభా పురస్కారాల ప్రధాన ఉత్సవం మహాసభ జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.శ్రీనివాసులు, రాష్ట్ర ప్రభుత్వ బీసీ కమిషన్ సభ్యులు కుందుర్తి గురవాచారి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సింహాద్రి కనకాచారి, పల్నాడు జిల్లా ఏఆర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజా, పీసీ పల్లి మండల విద్యాశాఖ అధికారి రాచగుండ్ల శ్రీనివాసులు, ప్రముఖ విద్యావేత్తలు హాజరవుతున్నారని, అర్హులైన 80 మంది విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉమ్మడి ప్రకాశంలోని మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉన్న సంఘ నాయకులు విశ్వబ్రాహ్మణ సోదరి సోదరమణులు అందరూ హాజరైఈ కార్యక్రమం జయప్రద చేయాలని ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులుచెన్ను పల్లి శ్రీనివాసాచారి కోరారు. ఈ సమావేశంలో దర్శి నాయకులు దొడ్డేటిపల్లి రామేశ్వ రాచారి, జిల్లా యూత్ అధ్యక్షులు తువ్వపాటి జనర్ధనాచారి, రాచర్ల రాజశేఖర్ కార్పెంటర్ యూనియన్ అధ్యక్షులు, సెక్రటరీ గుత్తికొండ కళ్యాణ్, రాచర్ల బ్రహ్మం, పొన్నపల్లి బ్రహ్మానందం, కోసూరి విజయలక్ష్మి, రిటైర్ టీచర్ చోడా చంద్రశేఖర ఆచారి, కె.కళావత, టీ.సామ్రాజ్యం లక్ష్మి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.




## ప్లాస్టిక్‌పై ప్రజలకు అవగాహన

వెలిగండ్ల, మేజర్న్యూస్: ప్రకాశం జిల్లా కలెక్టర్, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వెలిగండ్ల మండలంలోని మరపగుంట్ల గ్రామ పంచాయితీ పరిధిలో గురువారం ప్రపంచం పర్యవరణ దినోత్సవ సందర్భంగా స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వాడకంపై షాపు యాజమానులకు, గ్రామ ప్రజలకు ప్లాస్టిక్ వాడకం ద్వారా కలుగు అనర్ధాల గురించి గ్రామ ప్రజలకు వివరించి ఆక్టివిటీస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కనిగిరి నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, సర్పంచ్ వై.రాజేశ్వరి, సచివాలయ సిబ్బంది, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



టంగుటూరు, మేజర్న్యూస్: మండల పరిధిలోని టంగుటూరులోని నడిబొడ్డున ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ విగ్రహం వద్ద గురువారం శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగినవి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు, మాజీ గ్రామ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, మాజీ ఎంపీపీ చదల వాడ చంద్రశేఖర్, టిడిపి నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు కామని, స్థానిక ఎస్సై వి.నాగమల్లేశ్వర రావు శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోతుల నరసింహారావు, పోతుల రాజేంద్రప్రసాద్, మక్కెన కోటేశ్వరరావు, దామచర్ల శ్రీధర్ బాబు, గ్రామ పెద్దలు, శ్రీ హనుమాన్ భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పొగాకు రైతుకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలి



కొండేపి, మేజర్‌న్యూస్: పొగాకు రైతుకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని, పొగాకు రైతులను ఆదుకునేందుకు బోర్డు జోక్యం చేసుకొని ప్రభుత్వ సంస్థల ద్వారా కొనుగోలు జరపాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. గురువారం స్థానిక కొండపిలోని పొగాకు వేలం కేంద్రాన్ని రైతు సంఘం నాయకులు సందర్శించి, వేలం జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు,కార్యదర్శి, నాయకుడు, బుజ్జారి జయంతి బాబు,పమిడి వెంకట్రావు,ఎస్.కే మాబు మాట్లాడుతూ రైతులు వేలానికి తెస్తున్న వాటిలో 50 శాతం బేళ్లను తిరస్కరించడం వలన రైతులు ఎంతో నష్టం కలుగుతుందో తెలుసా అని నిర్వాహకులను ప్రశ్నించారు. కనిష్టదర కేజీ రూ 200 తగ్గించడం అత్యంత దారుణం అని పేర్కొన్నారు. గత సంవత్సరం కేజీ సగటు ధర రూ 265 కు కొనుగోలు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత సంవత్సరం కొనుగోలు చేసిన సగటు ధర కేజీకి 25 శాతం పెంచి ఈ ఏడాది కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం కేజీ రూ 360 పొగాకు ధర నేడు దారుణంగా పడిపోయిందని అన్నారు. ఈ ఏడాది విస్తీర్ణం పెరిగిన దిగుబడి తగ్గిందని అనుమతించిన మేరకు కొనుగోలు చేయనప్పుడు ఎందుకు అనుమతించాలని అధికారులు బయ్యర్లను రైతు సంఘం నేతలు ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మార్కెఫెడ్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను రంగంలో దించాలని డిమాండ్ చేశారు. వెంటనే లో గ్రేడ్ పొగాకును కూడా కొనుగోలు ప్రారంభించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు అబ్బూరి వెంకటేశ్వర్లు, బెజవాడ శ్రీనివాసులు, ముప్పరాజు చిన్న బ్రహ్మయ్య, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకుడు కేజీ మస్తాన్ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# చీమకుర్తిలో వైభవంగా హనుమ జయంతి వేడుకలు

**స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన డాక్టర్ మద్దాళి**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని మెయిన్ బజార్‌లో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో అనుమ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ ప్రథమ ప్రధాన అర్చకులు స్వర్గీయ మద్దాళి వెంకటేశ్వర్లు, రాజమ్మ జ్ఞాపకార్థం వారి తనయుడు ఆలయ మాజీ ప్రధాన అర్చకుడు డాక్టర్ మద్దాళి మాధవరావు, అంజనీ దేవి దంపతులు హనుమ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఆనవాయితీగా శ్రీ అభయ ఆంజనేయస్వామికి పట్టు వస్త్రాలు, గజమాల సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామికి పంచామృతాభిషేకాలు అనంతరం సింధూరంతో అలంకరించారు. ప్రత్యేకంగా తెప్పించిన తమలపాకులతో ఆకు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ అభయాంజనేయ స్వామికి ఇష్టమైన అప్పాలు, వడ పప్పు, బెల్లం అరటిపండ్లను సమర్పించారు. స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. రామనామ సంకీర్తనలతో శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం మారు మ్రోగింది. శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.. కార్యక్రమంలో సోమరాజు పల్లి వెంకట రమేష్ బాబు, సువర్చల దంపతులు, మంజునాథ్ భవ్య కార్తీక, భక్తులు భారీసంఖ్యలో పాల్గొని దర్శించుకుని శ్రీ అభ ఆంజనేయ స్వామి ఆశీస్సులు పొందారు.

## ప్లాస్టిక్ వాడకంపై అవగాహన



కొండేపి, మేజర్‌న్యూస్:ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణానికి ప్రజల ఆరోగ్యం, జీవనోపాధికి చాలా ముప్పని ఎంపీడీవో రామాంజనేయులు అన్నారు. జూన్ 5న పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నారు. గురువారం స్థానిక సచివాలయం-1 నుంచి బస్టాండ్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు వ్యాపారస్తులకు ప్లాస్టిక్ వాడకాలపై అవగాహన కల్పించి కరపత్రాలు పంచిపెట్టారు. ఎంపీడీవో రామాంజనేయులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలు భూమి, నీరు, గాలి, సముద్రాలలో కాలుష్యం చేస్తాయని ఇది వన్యప్రాణులు మానవుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, ప్రజలకు, వ్యాపారస్తులకు సూచించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ అంజలిదేవి, వీఆర్వో సుశీల, పంచాయతీ సెక్రటరీ రామ్మోహన్ రావు, డిపి కోటిరత్నం, మహిళా కానిస్టేబుల్ వాసవి, కొండపి సచివాలయం-1, 2 సిబ్బంది పాల్గొన్నారు.



## 200 బైక్‌లు, 10 ఆటోలు, 2 కార్‌లు సీజ్

**- కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్**


కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు, కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆధ్వర్యంలో కనిగిరి సబ్-డివిజన్‌లో ట్రాఫిక్ వయోలేషన్స్ పై పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేశారు. ఇందులో భాగంగా హెల్మెట్, లైసెన్స్, ఆర్‌సి బుక్ లేని, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ చేస్తున్నటువంటి సుమారు 200 బైక్ లు, 10 ఆటోలు, 2 కార్‌లు పోలీసులు సీజ్ చేసారు.ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని జరిపినట్టు డి.ఎస్.పి.సాయి ఈశ్వర్ యస్వంత్ తెలిపారు. ప్రజలు విధిగా హెల్మెట్ ధరించాలని, యువత ట్రిపుల్ రైడింగ్ చేయవద్దని అలానే తల్లి తండ్రులు ఎవరూ కూడా పిల్లలకి వాహనాలు ఇవ్వకూడదని తెలియజేశారు. కార్‌లు ఉన్నవాళ్లు పరిమిత వేగంలో మాత్రమే ప్రయాణం చేయాలని, ఆటోలో ఓవర్ లోడింగ్ చేసి ప్రయాణం చేయరాదని సూచించారు.

# ఉపాధి హామీ పనులను ఎంపిడిఓ పరిశీలన



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గుమ్మల కర్ర గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా ఉపాధి హామీ ఏపిఓ శ్రీనివాస్ నాయక్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి అవకతవకలు జరగడానికి వీలు లేదని మస్టర్ల నిర్వహణలో ఎటువంటి అవినీతి జరగకూడదని ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పనిచేయాలని ఉపాధి కూలీలకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఉపాధి హామీ పనికి వచ్చే వారి హాజరు శాతం పెంచాలని తెలి పారు. పనికిరాని వారికి హాజరు వేస్తే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పలు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, ఉపాధి హామీ ఏపీవో శ్రీనివాస్ నాయక్, ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



వేటపాలెం, మేజర్‌న్యూస్:మండలంలోని రావురోడ్‌లో గల శ్రీ అభయాంజనేయస్వామి వారికి హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా ఉదయం చక్కెర, గంధం, సింధూర, పంచామృత అభిషేకాలు, తోమాల సేవ వంటి విశేష పూజలు నిర్వహించినట్లు, సాయంత్రం స్వామివారి నగరోత్సవం అత్యంత వైభవంగా జరిపేందుకు సన్నహాలు జరుగుతున్నాయని కనుక గ్రామ ప్రజలు వేలాదిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆలయ అర్చకులు చోడవరపు నాగేశ్వరరావు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు పిళ్ళారి శెట్టి సతీష్, ఉమ్మడి సింగు రమేష్, మాదిరెడ్డి సాయి కృష్ణ, గుత్తి శ్రీనివాస్ బాబు (మునసాబు) ఆలయ వ్యాఖ్యాత, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని వేటపాలెంలో వెంచేసియున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి దేవస్థానంలో గల సువర్చల వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి వేడుకలు ఆలయ కమిటీ సభ్యులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి హనుమాచార్యులు మాట్లాడుతూ, ఉదయం నుండి స్వామి వారికి అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించామని, శ్రీ లలితా కామేశ్వర భక్త బృందం వారిచే 'హనుమాన్ చాలీసా' 108 సార్లు పారాయణం చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం శ్రీ సువర్చల వీరాంజనేయ స్వామి శాంతి కళ్యాణం భక్తుల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు అధిక సంఖ్య పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, శాంతి కళ్యాణం తిలకించారు. వచ్చిన భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలతో పాటు అన్న వితరణ ఏర్పాట్లు కమిటీ వారు నిర్వహించారు.

## ఏపిఆర్ఎస్ స్కూల్‌కి ఐదుగురు విద్యార్థులు ఎంపిక




కొండేపి, మేజర్‌న్యూస్: ఏప్రిల్ 25న జరిగిన ఏపిఆర్ఎస్ 5వ తరగతి ప్రవేశ పరీక్ష వ్రాసి ఉత్తీర్ణత పొందిన కొండపి మండలం, యంపిపిఎస్ దాసిరెడ్డిపాలెం విద్యా ర్థులు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు సిహెచ్ ఆంజనేయులు తెలియ చేశారు. ఎంపికైన విద్యార్థులు అమ్మనబ్రోలు కు నలమాల నిషిత, సంతనూతల పాడుకు ఎన్.జ్ఞానేశ్వర్, ఎన్.నరసింహ రాజు, ఏ.జ్ఞానేశ్వర్, గుంటూరు పాఠశాలకు ఎన్.పవన్ కుమార్, నెల్లూరు పాఠశాలకు అఖిల్ కుమార్ ఎంపిక య్యారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. చిన్నారులకు శిక్షణ ఇచ్చి పాఠశాలను అభివృద్ధి పథంలో నడుపుతున్న ఉపాధ్యాయులను తల్లిదండ్రులు గ్రామస్థులు అభినందించారు.

## ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్, సీటు బెల్టు ధరించాలి



నంతమాగులూరు మేజర్‌న్యూస్: రోడ్డుపై ప్రయాణించే వాహన చోదకులు విధిగా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించాలని ప్రమాద సమయాలలో అవి ప్రాణాలను కాపాడుతాయని స్థానిక ఎస్సై పట్టాభిరామయ్య తెలిపారు మండలంలోని పుట్ట వారి పాలెం అడ్డ రోడ్డు నందు విజువల్ పోలీసు లో భాగంగా వాహన చోదకులకు అవగాహన నిర్వహించారు హెల్మెట్ ధరించని లైసెన్స్ లేని వాహన చోదకుల నుండి 2590 రూపాయల చలానాలు విధించినట్లు ఎస్సై ఎం పట్టాభిరామయ్య తెలిపారు.

## అభయాంజనేయ స్వామికి ఎమ్మెల్యే దామచర్ల ప్రత్యేక పూజలు



టంగుటూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని తూర్పునాయుడుపాలెం జాతీయ రహదారి వద్దనున్న శ్రీ అభయాంజనేయ స్వామికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి కృపకు పాత్రులైనారు. శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా తూర్పు నాయుడుపాలెం అభనాంజనేయ స్వామి భారీ విగ్రహం వద్ద నిర్వాహకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి దామచర్ల జనార్ధన కుటుంబసభ్యులతో పాటు గ్రామంలోని ప్రజలు, శ్రీహనుమాన్ భక్తులు భారీసంఖ్యలో పాల్గొని శ్రీఅభయాంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదములు స్వీకరించారు. అనంతరం నిర్వాహ కులు భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ శ్రీహనుమాన్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం జయప్రదం అయినందుకు నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. శ్రీఅభయాంజనేయస్వామి ఆశీస్సులతో తూర్పునాయుడుపాలెం గ్రామ ప్రజలు క్షేమంగా ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ తెలిపారు.

# అవాస్తవాలు నమ్మొద్దు

ఒంగోలులో ట్రిబుల్ ఐటీ క్యాంపస్ రద్దు ప్రచారం అవాస్తవం
విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన పడొద్దు
మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



టంగుటూరు, మేజర్‌న్యూస్ : ఒంగోలులో ట్రిబుల్ ఐటీ క్యాంపస్ రద్దు అవుతుందన్న కొన్ని పత్రికల కథనాలు అవాస్తవమని విద్యార్థులు, తల్లితండ్రులు ఆందోళన చెందవద్దని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. గత కొద్ది రోజులుగా ఒంగోలులోని ట్రిబుల్ ఐటి క్యాంపస్ రద్దు అవుతుందంటూ కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాల దృష్ట్యా ఈ అంశంపై ట్రిబుల్ ఐటీ క్యాంపస్ అధికారులతో గురువారం నాడు ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి సమీక్షించారు. దీనికి సంబందించి అన్ని విషయాలు మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒంగోలులో త్రిబుల్ ఐటీ క్యాంపస్‌ని రావ్ అండ్ నాయుడు ఇంజనీరింగ్ కాలేజ్, ఎస్ఎస్ఎన్ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్నారు. కానీ ఇప్పుడు రావ్ అండ్ నాయుడు కాలేజీ యాజమాన్యం లీజుకు నిరాకరిస్తోంది. అందువల్ల రావ్ అండ్ నాయుడు కళాశాలలో మొదటి సంవత్సరం విద్యనభ్యసించే ఇంజనీరింగ్ విద్యార్థులను మాత్రమే ఇడుపులపాయ త్రిబుల్ ఐటీ క్యాంపస్ కి మార్చడం జరుగుతుంది. ఎస్.ఎస్.ఎన్ కాలేజీలో ఇంజనీరింగ్ విద్యనభ్యసించే సెకండ్ ఇయర్ నుంచి ఫైనల్ విద్యార్థులు యధావిధిగా ఇక్కడే కొనసాగుతారు. విద్యార్డులు తల్లితండ్రులు ఎవరూ ఆందోళన చెందవద్దు. గత ప్రభుత్వం త్రిపుల్ ఐటీ క్యాంపస్‌కి భవనాలు నిర్మించకపోవడం వల్లే ఈ దుస్థితి. కొత్త క్యాంపస్ భవనాలు నిర్మించే వరకు ఈ సర్దుబాటు కొనసాగుతుందని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# శ్రీ హరి హర క్షేత్రంలో వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు

**విశేష పూజలు, అభిషేకం, హోమాలు నిర్వహించిన రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగరావు దంపతులు**







చీమకుర్తి, మేజర్‌న్యూస్: హనుమజ్జయంతి సందర్భంగా శ్రీహరిహర క్షేత్రంలో శ్రీప్రసన్న ఆంజనేయ స్వామి వారికి విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండు రంగరావు దంపతులు,శిద్దా కుటుంబ సభ్యులు మరియు ఆలయ అర్చకులు,ఉభయ దాతలు,భక్తులు రుత్వికుల ఆద్వర్యంలో గురువారం ఉదయం గణపతి పూజ, పుణ్యహవచనం,అగ్ని ప్రతిష్ఠ, గణపతి హోమం,మన్య సోక్తహోమం, శ్రీ ఆంజనేయస్వామి వారి మూల మంత్ర హోమం,నవ గ్రహ హోమం, మహా పూర్ణాహుతి భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులచే సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం,ఆర్యవైశ్య మహిళ భక్తుల నిర్వహణలో 108కలశాలతో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారికి గంగా జలం, పంచామృత, సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకం నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు అభిషేక సేవల అనంతరం స్వామి వారికి లక్షనాగ వల్లి దళార్చన నిర్వహించారు. అనంతరం శిద్దా వెంకట సుబ్బమ్మ, వెంకటేశ్వర్లు ట్రస్ట్ అధ్వర్యంలో భక్తులకు,అన్న ప్రసాదాలు అందచేసారు.

### వైభవంగా శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి వారి నగరోత్సవం

హనుమ జయంతి సందర్భంగా శ్రీ హరిహర క్షేత్రం నుండి చీమకుర్తి పుర వీధుల్లో స్వామి వారి నగరోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. చీమకుర్తికి చెందిన హనుమాన్ భక్తులు,ఆర్యవైశ్య మహిళలు స్వామి వారి నగరోత్సవంలో పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణం ఆలాపన చేశారు. ఈ కార్యక్రమంలో, ఆలయ ఇంచార్జీ ఎమ్.వెంకటేశ్వర్లు, ఆలయ అర్చకులు సుబ్రమణ్య శర్మ,హరి వెంకట కుమారా చార్యులు,హరి కృష్ణ శర్మ,కృష్ణ శర్మ,ఉభయ దాతలు,భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ శోభా యాత్ర

– శోభయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: హనుమజ్జయంతి సందర్భంగా కనిగిరి పట్టణంలో హనుమాన్ శోభా యాత్ర గురువారం కన్నుల పండుగగా జరిగింది. కొత్తూరు అభయాంజనేయ స్వామి దేవస్థానంలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ శోభా యాత్రను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈయాత్రలో ఆంజనేయస్వామి, ఛత్రపతి శివాజీ మహారాజ్ లను ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లపై ఉంచి పట్టణంలో గ్రామోత్సవం నిర్వహించారు. హనుమాన్ శోభాయాత్ర గార్లపేట రహదారిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి ప్రారంభమై పట్టణంలోని పురవీధులలో సాగింది. శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్ పర్యవేక్షణలో సీఐ ఖాజావలి, ఎస్సై పోలీసు బంధోబస్తు నిర్వహించారు.










ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం ఢిల్లీ ఎయిర్ పోర్టులో స్వాగతం పలికిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి

# ప్రజా సమస్యల పరిష్కారం కూటమి లక్ష్యం: వెంగయ్య



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం, ప్రజాసమస్యల పరిష్కారం లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బి.వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు అన్నారు. గురువారం మండలంలోని నల్లమడుగుల ఎస్టీ కాలనీలో పలువురు యానాదులకు పుట్టినతేది ధ్రువీకరణ పత్రాలు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అనర్హులుగా సంవత్సరాల నుండి ఉంటున్నట్లు మండల టిడిపి నాయకులద్వారా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి దృష్టికి స్థానిక ఆర్‌ఎంపి వైద్యులు డాక్టర్ షేక్ అక్బర్, పలువురు నాయకులు తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఉగ్ర సంబంధిత అధికారులతో మాట్లాడి అర్హతకలిగిన ప్రతిఒక్కరికీ జనన ధ్రువీకరణ పత్రాలు మంజూరుచేసి ఆధార్ నమోదు చేయాలని తెలుపగా ఇటీవల 70మందికి జననధ్రువీకరణ పత్రాలు అధికారులు మంజూరు చేయగా గురువారం నల్లమడుగుల ఎస్టీకాలనీలో ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురికి ఆధార్ నమోదుచేయగా మండల టిడిపి నాయకులు పలువురికి ఆధార్ నమోదు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేకశ్రద్ధ వహించి జనన ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయించగా ఆధార్ నమోదుకు అవకాశం ఏర్పడినట్లు ప్రజాసమస్యల పరిష్కారానికి టిడిపి కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషిచేస్తున్నట్లు అందుకు నిదర్శనం జనన ధ్రువీకరణ పత్రాలు ఆధార్ నమోదు అని ప్రజలు టిడిపికి అండగా నిలబడి సహకరించాలని త్వరలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్టీకుటుంబాలు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, షీప్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు తోడేటి గోపి, యన్.సి.మాలకొండయ్య, బొబ్బూరి రమేష్, బి.వెంకటాద్రి, డాక్టర్ షేక్ అక్బర్, మోహనరావు, ఆధార్ నమోదు డీప మమత, పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీలు సమన్వయంతో పనిచేయాలి: బొమ్మనబోయిన వెంగయ్య



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గ్రామ టిడిపి కమిటీల ప్రతినిధులు సమన్వయంగా పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య,ప్రధానకార్యదర్శి మన్నేపల్లిశ్రీనివాసులు,నాయకులు అన్నారు. గురువారం మండలంలోని ఆనికాళ్లపల్లె టిడిపి గ్రామ కమిటీని ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా ఆనికాళ్లపల్లె పంచాయతీ టిడిపి అధ్యక్షుడుగా యడవల్లి నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడుగా షేక్ మౌలాలి, ప్రధానకార్యదర్శిగా తుమ్మల మాధవ, బూత్ కమిటీ కన్వీనరుగా షేక్ అబ్దుల్ రహమాన్ ఇతర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, నాయకులు మాట్లాడుతూ గ్రామ కమిటీ కార్యవర్గం ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అదేవిధంగా కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రజలకు వివరించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచేలా కృషిచేయాలని అదేవిధంగా గ్రామపంచాయతీ ప్రజలకు అందుబాటులో ఉండి సమన్వయంగా పనిచేయాలని తెలిపి నూతన గ్రామకమిటీకి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షుడు తోడేటి గోపి, నాయకులు కామనబోయిన వెంకటస్వామి (సర్పంచ్, చెర్లోపల్లె) యన్.సి.మాలకొండయ్య, బొబ్బూరి రమేష్, బత్తుల వెంకటాద్రి, రేనాటి వెంకటేశ్వర్లు(ఆర్.వి), డాక్టర్ షేక్ అక్బర్, కె.వెంకట కొండయ్య, మూరం జనార్దనరెడ్డి, చంద్రశేఖర్, షేక్ ఖాజావలి, యం.వెంకటేశ్వరరెడ్డి, భూషణం, స్థానిక టిడిపి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి కృషి చేయాలి

**- ఏఎంసీ చైర్మన్ నాగవేణి సుబ్బారావు**





దర్శి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దర్శిలో క్రీడల అభివృద్ధికి కృషి చేయాలని, మినీ స్టేడియం ఏర్పాటుకు నిధులు కేటాయించాలని శాప్ చైర్మన్ రవి నాయుదుని దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు కోరారు. యువగళం సభ్యులు, తెలుగుయువత నాయకుల ఆహ్వానం మేరకు శాప్ చైర్మన్ రవినాయుడు దర్శికి గురువారం వచ్చారు. ఈ సందర్భంగా దర్శిలోని గడియార స్తంభం వద్ద ఆయనకు నియోజకవర్గ టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి దర్శిలో క్రీడల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి టౌన్ టీడీపీ అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ, దర్శి మండల టీడీపీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, 13వ వార్డు కౌన్సిలర్ శ్రీనాథ్, 14వ వార్డు కౌన్సిలర్ రామగిరి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కర్ర శీను, దర్శి యువగళం వలంటీర్లు కల్లూరు సుబ్బు, గుర్రం బాలకృష్ణ, బ్రహ్మం చౌదరి వీరాయపాలెం యువ నాయకులు కొండలు, ఉలవసురేష్ అంబటి గోవింద్ రెడ్డి, మారం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొని రవి నాయుడిని ఘనంగా సన్మానించారు.



# సచివాలయాలను ఎంపీడీవో తనిఖీ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రేషన్ కార్డుల ఆన్లైన్ అప్లికేషన్లు తీసుకోవడంలో సచివాలయ సిబ్బంది అశ్రద్ధ చేయవద్దని, అర్జీదారులను ఇబ్బందికి గురి చేయవద్దని ఎంపీడీవో పి.సునీత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని ఉమామహేశ్వరపురం, పూరి మెట్ల, ఈదర గ్రామ సచివాలయాలను ఎంపీడీవో పి. సునీత గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా సచివాలయాలలో సిబ్బంది హాజరు రిజిస్టర్ లను, సచివాలయ రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈదరలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బందికి ప్రస్తుతం జరుగుతున్న సర్వేలు సకాలంలో పూర్తిచేయాలని సూచించారు. అర్హులైన ప్రతి వారికి కొత్త రేషన్ కార్డులు వచ్చేందుకు ప్రజల వద్ద నుండి ఆన్లైన్లో అప్లికేషన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జె.శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వీరాంజనేయ స్వామి వేడుకలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయస్వామి వారి జయంతి వేడుకలు చాలా వైభవంగా జరిగినవి. పంచామృతాభిషేకము, నూతన వస్త్రధారణ, పూల అలంకరణ, మినప వడలతో మాల, సహస్ర నామ పూజ, నైవేద్యం, మంగళహారతి, మంత్ర పుష్పము, తీర్థ, ప్రసాద వినియోగం ఇత్యాధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం దేవస్థానం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ధర్మకర్త జవ్వాజి విజయ భాస్కరరావు, ఈట ఈదుల చిన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో జరిపించారు. కుందురు చిన్న కాశిరెడ్డి భవనం రామ కృష్ణారెడ్డి, చిన్నమానగొండ శ్రీనివా సులు, గోను శ్రీను, వెంకటేశ్వర్లు, బాసాని గాలిరెడ్డి, గుణుపూటి వెంకన్న, ఈర్ల నాసరమ్మా, అనంతలక్ష్మి, పోలేపల్లి లక్ష్మీ, శేషుకుమారి, భక్త జనులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయాలి



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఈనెల 24న జరుగుమల్లి మండలం చింతలపాలెం గ్రామంలో జరుగునున్న భారతరత్న అంబేద్కర్ జయంతోత్సవాలను జయప్రదం చేయాలని మాల ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు పేర్కొన్నారు. టంగుటూరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం అంబేద్కర్ జయంతి ఉత్సవాల పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి వేడుకలలో అంబేద్కర్ మనవడు భీమారావు యశ్వంత్ అంబేద్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారని తెలిపారు. టంగుటూరు టోల్ ప్లాజా వద్ద నుండి చింతలపల్లి గ్రామం వరకు భారీ ర్యాలీ జరుపుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అశోక్ బాబు అంబేద్కర్ వాదులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.బాలకోటయ్య, డి.చంద్రబాబు, టి.క్రాంతి, ఆనంద్, వంశీ, అంబేద్కర్ యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: వేంపాడులోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతిని గురువారం ఘనంగా భక్తులు నిర్వహించారు. హనుమజ్జయంతి పురస్కరించుకొని సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు, తమలపాకుల పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా దేవాలయాన్ని వివిధ రంగులతో శోభాయమానంగా అలంకరించారు హనుమాన్ జయంతి సందర్భంగా దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు నిర్వహించారు. అదే విధంగా దేవాలయం వద్ద భజనలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.



# కన్నుల పండువగా హనుమాన్ జయంతి ఉత్సవాలు





అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రస్తుత పుణ్యక్షేత్రమైన సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి ఉత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. హనుమాన్ జయంతి సందర్భంగా దేవస్థానం లో స్వామివారికి జరిగిన లక్ష తమలపాకుల పూజా కార్యక్రమం లో, యాగశాలలో జరిగిన యజ్ఞంలోనూ విమాన శిఖరం నిర్మాణ దాత నలమలపు విజయ భాస్కర్ రెడ్డి శ్రీదేవి దంపతులు మరియు ఆలయ సహాయ కమిషనర్ మదమంచి తిమ్మనాయుడు రిషిత దంపతులు పాల్గొన్నారు. జయంతి సందర్భంగా జరిగిన అన్ని పూజా కార్యక్రమాలు వేద పండితులు వంగల హరిశంకరావధాని నేతృత్వంలో విశేషంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడు నేతృత్వంలో ఆలయ సిబ్బంది ఏర్పాట్లను చేశారు. క్యూ లైన్ లలోని భక్తులకు మంచినీరు, మజ్జిగ అందించారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని ఆనంద ఆశ్రమంలో హనుమాన్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి మణి బాబు శర్మ ఉదయం నుండి స్వామి వారికి గణపతి పూజ పుణ్యావచనం, పంచామృత అభిషేకాలు, అష్టోత్తర శతనామా వళి, సహస్రనామ పూజలు, ఆకు పూజ మొదలగు ప్రత్యేక పూజలు నిర్వహిం చి మహా నైవేద్యాలు సమర్పించారు. అనంతరం దొనకొండలోని ప్రసన్నాం జనేయ స్వామి దేవాలయం నుండి ఆశ్రమం వరకు హనుమాన్ శోభాయాత్ర నిర్వహి ంచారు. వచ్చిన భక్తులకు భైరవానంద స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వధూవరులను ఆశీర్వదించిన శిద్దా సుధీర్



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మారెళ్ళ గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తనయుడు టిడిపి బోర్డు మాజీ సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ పాల్గొన్నారు. ఆ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సుంకర రాఘవరెడ్డి వెంకట మాధవిల కుమారుడు మహేంద్ర, శేషమ్మల వివాహ కార్యక్రమానికి సుధీర్ కుమార్ హాజరయ్యారు. నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మందలపు వెంకట్రావు మాజీ మండల టిడిపి అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచులు మేదరమెట్ల వెంకట్రావు, బద్రి గోపాల్ రెడ్డి, చావ బ్రహ్మయ్య చౌదరి, నిడమానూరు శ్రీను, మానం నరసింహారావు, గుంటుపల్లి రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో విజయవాడ గోడ పత్రిక ఆవిష్కరణ



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అమరావతి విజయవాడ మూడవ రాష్ట్ర కౌన్సిల్ మహాసభ జూన్ 5వ తేదీన విజయవాడలో జరుగును. ఆ సందర్భముగా మార్కాపురం తాలూకా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘము తరపున ఛలో విజయవాడ గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షుడు కొల్లి చెంచిరెడ్డి, సెక్రటరీ బండి వెంకటేశ్వరరావు, ట్రెజరర్ బుడే సాహెబ్, కార్యవర్గ సభ్యులు ఖాన్, కోమలి, శేఖర్, శివ కుమార్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఛలో విజయవాడ కార్యక్రమాన్ని అన్నీ శాఖల సిబ్బంది పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ల

## దర్శిలో కార్డెన్ సెర్చ్

### సరైన ధృవపత్రాలు లేని 30 మోటార్ సైకిల్, 6ఆటోలు సీజ్



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి మున్సిపాలిటీ పరిధిలో సాయి నగర్‌లో గురువారం పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్థానికంగా ఎవరైనా ఆ సాంఘిక కార్యకలాపాలు పాల్పడుతున్న, అనుమానితుల సంచారిస్తున్న తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. సరైన ధ్రువపత్రాలు లేని 30 మోటార్ సైకిల్ ఆరు ఆటోలను పోలీసులు సీజ్ చేశారు ఈ కార్యక్రమంలో దరిశి సిఐ వై.రామారావు దరిశి ముండ్లమూరు తాళ్లూరు ఎస్సైలు ఎం.మురళి, కే.కమలాకర్, మల్లికార్జున్, 30 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా మంత్రులకు శాసనసభ్యులకు ఎంపీకి కృతజ్ఞతలు



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్లలో జరిగిన పార్లమెంట్ స్థాయి మినీ మహానాడులో యానాదుల కార్పొరేషన్ ఏర్పాటుకు బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు తన అభిప్రాయాన్ని మంత్రులకు తెలిపారని వారు కూడా సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారని తలియజేశారు యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు టిడిపి రాష్ట్ర నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్. స్థానిక మహాత్మాజీపురం లో జరిగిన యానాది సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో తిరువీధుల శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ యానాదులకు సముచిత స్థానం కల్పించిన పార్టీ తెదేపా పార్టీ అని అన్నారు. యానాదులను గుర్తించి 2019లో కందుకూరు, కావలి సభలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చి ఉన్నారని యువగళం పాదయాత్రలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చి ఉన్నారని అన్నారు. బాపట్లలో జరిగిన పార్లమెంటు స్థాయి మినీ మహానాడులో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు యానాదుల కార్పొరేషన్ ఏర్పాటు కై ప్రస్తావించగా జిల్లా మంత్రులు జిల్లా శాసనసభ్యులు, బాపట్ల పార్లమెంట్ సభ్యుడు సానుకూలంగా స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్లి కడపలో జరుగు మహానాడులో యానాదుల కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రకటన చేసే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సమావేశంలో ఏకశిరి అంజిబాబు, చేవూరి శ్రీనివాసరావు, సుబ్బారావు, జె మురళి తదితరులు పాల్గొన్నారు.

## మండపం తొలగింపులో లభించిన రాగి నాణెములు,యంత్రము



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లింగోద్భవ స్వామి వారి దేవస్థాన ఆవరణలో శిథిలమైన స్వామివారి కళ్యాణ మండప స్థానములో నూతన కళ్యాణ మండ పము నిర్మాణానికి గురువారం పాత కళ్యాణ మండపము పై భాగములో గల శిఖరమునకు పూజా కార్యక్రమంలో జరిపి తొలగిస్తుండగా శిఖరము క్రింద మూడు అంగుళముల రాగి యంత్రము, 1918 సంవత్సరం నాటి రాగి నాణెములు 8 లభించనవని వీటిని నూతన కళ్యాణ మండపం నిర్మాణము జరిగిన తర్వాత విమాన గోపుర శిఖర ప్రతిష్ట కార్యక్రమంలో పాత యంత్రము, నాణెములు నిక్షిప్తం చేయడం జరుగుతుందని ఆలయ వంశపారంపర్య అర్చక స్వామి దండిభోట్ల శ్రీనివాస శాస్త్రి తెలిపారు. అర్చక స్వామికి భద్రపరచమని అప్పజెప్పడం జరిగింద న్నారు, ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డి ఈ సిహెచ్ శ్రీనివాసులు, ఏఈ ఏ మధు, కాంట్రాక్టర్ ఘంటా సాంబశివరావు, విష్ణు మొలకల నాంచారయ్య, దొంతి రెడ్డి శివ నాగేందర్ రెడ్డి, అక్కల బ్రహ్మానందరెడ్డి, ద్వారపు వెంకటేశ్వర రెడ్డి, కుంచెల శివారెడ్డి గూడవల్లి అంజి బాబు తదితరులు పాల్గొన్నారని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్ర మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్‌గా షేక్ ఇమామ్ హుస్సేన్



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరు నియోజకవర్గం జంపని గ్రామానికి చెందిన షేక్ ఇమామ్ హుస్సేన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ గా నియమితులయ్యారు. ఈ సంద ర్భంగా షేక్ ఇమామ్ హుస్సేన్ నియోజకవర్గం లోని పలువురు వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు ను మర్యాద పూర్వకంగా కలిసి నాకు పదవి రావడానికి సహకరించిన అశోక్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. అశోక్ బాబు షేక్ ఇమామ్ హుస్సేన్‌ను శాలువాలతో సత్కరిం చారు. అనంతరం అశోక్ బాబు మాట్లాడుతూ యువ నాయకుడు హుస్సేన్ కు రాష్ట్ర మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్గా పదవి రావడం సంతోషకరమని వైసీపీ పార్టీలో కష్టానికి తగ్గ ఫలితం ఉంటుందన్నారు. హుస్సేన్ మాట్లాడుతూ తన పై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి పార్టీ పటిష్టతకు కృషి చేసి రానున్న రోజుల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి గెలుపుకు మరియు అశోక్ బాబు ను ఎమ్మెల్యేగా గెలిపిం చుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు హుస్సేన్ కు అభినందనలు తెలిపారు.



## శ్రీ అభయాంజనేయ స్వామికి పూజలు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని ఖాజీపాలెం గ్రామపంచాయతీ శివారులోని కప్పల వారి పాలెం గ్రామంలో స్వయంభువుగా వేంచేసియున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి జయంతి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకము, తమాలార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించిన పిట్టలవానిపాలెం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దెందుకూరి సీతారామరాజు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థికి రూ. 1,10,000 /- అందజేత



అద్దంకి, మేజర్‌న్యూస్: ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యధికంగా 591 మార్కులు సాధించిన శ్రీనాగార్జున హైస్కూల్ విద్యార్థి బోడెంపూడి నవదీప్ కు పాఠశాల యాజమాన్యం రూ. 1,10,000/- ప్రకటించింది. సంబంధిత నగదును చెక్కు రూపంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా గురువారం విద్యార్థికి అందించారు. ఈ కార్యక్రమానికి శ్రీ నాగార్జున హై స్కూల్ కరస్పాండెంట్ ఏవీ సుబ్బారావు, స్కూల్ ప్రిన్సిపాల్ రామకృష్ణ విద్యార్థి తలదండ్రులు మహేశ్వరరావు, శ్రీలత ఉన్నారు.

## వైస్ ఎంపీపీకి మండల టైలర్ల సంఘం సన్మానం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: పట్టణ, మండలం టైలర్స్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో త్రిపురాంతకం మండలం వైస్ ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన పాటిబండ్ల క్రిష్ణని కలిసి పూలమాలలు శాలవాలు వేసి స్వీట్‌లు పంచి పెట్టి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ కరీముల్లా మాట్లాడుతూ పాటిబండ్ల కృష్ణ ఒక సాధారణ టైలర్‌గా జీవనం మొదలుపెట్టి అంచెలు అంచేలుగా ఎదుగుతూ ఈ రోజు మండలం వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నిక కావటం అనితర సాధ్యం అని ఆయన ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటూన్నని అన్నారు. ఈ కార్యక్రమంలో టి.కోటి, సిహెచ్ వెంకటేశ్వర్లు, జి.శ్రీను, డి.శ్రీను, శంకర్, నాసర్ వలి, జి.ప్రసాద్, కాశయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన తిరంగా ర్యాలీ

## వెల్లువిరిసిన దేశభక్తి - పెద్దఎత్తున ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

పొదిలి, మేజర్‌న్యూస్: ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా గురువారం పట్టణంలో భారీగా తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక విశ్వనాథపురం లోని ఆంజనేయస్వామి గుడి వద్ద నుండి పెద్ద బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భాన్ని పురస్కరించుకొనీ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు తిరంగా ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. విరోచిత పోరాటం చేసి అమరులైన సైనికుల త్యాగలకు, త్రివిధ దళాలకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు,మేధావులు, విద్యావేత్తలు,జర్నలిస్టులు, వ్యాపారస్తులు, విశ్రాంత ఉద్యోగులు, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు, బిజెపి కార్యకర్తలు నాయకులు, దేశభక్తి ప్రేరణతో మూవెన్నెల జాతీయ జెండాలు ప్రదర్శిస్తూ,దేశభక్తి పూరిత నినాదాలతో తిరంగా యాత్రను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బిట్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, న్యాయవాది ఇనగంటి శైలజా, వీరిశెట్టి విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ మద్దుల శ్రీనివాస రావు, జర్నలిస్టులు, అధ్యాపకులు, విద్యార్థులు, బిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్




నారపు శెట్టి నాయుడు,మేధావులు, బిజెపి సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, బిజెపి జిల్లా మైనార్టీ కన్వీనర్ సయ్యద్ మహ్మద్ భాష, బిజెపి పొదిలి మండల అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు యుద్ధం మహేష్, బిజెపి నాయకులు సూరెడ్డి శ్రీనివాసరెడ్డి, చంద్ర, షేక్ భాష, సయ్యద్ భాష, షేక్ రఫీ, కోటేశ్వరావు, సత్యనారాయణ,నేలటూరి డిబ్బారెడ్డి,హామీద, ఖాజ, శ్రీనివాసులుతదితరులు పాల్గొన్నారు.

## మండలంలో హనుమాన్ శోభాయాత్ర


### వీరాంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే కొండయ్య ప్రత్యేక పూజలు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల హనుమాన్ జయంతి సందర్భంగా చీరాలలోని హనుమాన్ ఆలయాలన్నీ భక్తులతో కిక్కిరిసి పోయాయి. చీరాల మండలం ఈపురుపాలెంలోని హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించి స్వామివారి అన్న ప్రసాదాలను ప్రజలకు పంచిపెట్టారు. అనంతరం పట్టణంలోని వీరాంజనేయస్వామి ఆలయంలో శాసనసభ్యులు ఎం.ఎం. కొండయ్య యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద హనుమాన్ శోభాయాత్రను గుమ్మడికాయ, టెంకాయలు కొట్టి ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం శోభాయాత్రలో పాల్గొన్నారు. హనుమాన్ భారీ విగ్రహంతో పాటు, దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలతో పట్టణ పుర వీధులగుండా శోభాయాత్ర కొనసాగింది. జైహనుమాన్ అంటూ పెద్ద సంఖ్యలో భక్తులు శోభయాత్రలో పాల్గొన్నారు. హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో గత ఏడు ఏళ్ళుగా హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందని ఈ ఏడాది ఎనిమిదో సంవత్సరం హనుమాన్ శోభాయాత్రను ఘనంగా నిర్వహించుకుంటున్నామని కమిటీ ప్రతి నిధులు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చీరాల వన్ టౌన్ సిఐ సుబ్బారావు సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా సామంతపూడి నాగేశ్వరరావు మనవరాలి ఓణీల వేడుకలు

### చిన్నారి ప్రణీతను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కందుల తండ్రి నారాయణరెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్: మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరావు లలిత కుమారిల మనవరాలు చిరంజీవి ప్రణీత ఓణీల వేడుకలు గురువారం స్థానిక దర్శి రోడ్ లోని మంజునాథ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తండ్రి కందుల నారాయణరెడ్డి హాజరై చిన్నారి ప్రణీతకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, టిడిపి జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు షేక్ యాసిన్, కల్లూరి సోమయ్య, పుట్ట ఏడుకొండలు, కట్ట బ్రహ్మ రెడ్డి, తల మల్ల వెంకట్రావు, ముని శ్రీను, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలి

### - జెవివి జిల్లా కార్యదర్శి జయప్రకాష్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో భగత్ సింగ్ కాలనీ నందు భగత్ సింగ్ చిల్డ్రన్స్ క్లబ్ పేరుతో సమ్మర్ క్యాంప్ నిర్వహించటం జరిగింది. ఈ క్యాంప్ ను 30 మంది విద్యార్థులతో మే 4న ప్రారంభించి గురువారంతో ముగిసింది. ఈ కార్యక్రమం డివైఎఫ్ఐ నగర నాయకులు కె.వంశీధర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర నాయకులు ఉసురుపాటి కిరణ్ మాట్లాడుతూ ఈ 18 రోజుల పాటు విద్యార్థులకు ఇంగ్లీష్ చదవడం-రాయడంతో పాటు హ్యాండ్ రైటింగ్, స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించడం, డ్రాయింగ్, క్రాఫ్టింగ్ వంటి వివిధ అంశాలను విద్యార్థులకు నేర్పించడం జరిగిందన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.జయప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చదువుల్లో బాగా రాణించాలనీ, మూఢనమ్మకాలు దూరంగా ఉండి శాస్త్రీయ దృక్పథం కలిగి వుండాలనీ, జ్ఞాన సముపార్జనకు పుస్తక పఠనం అలవాటుగా కలిగి ఉండాలని తెలిపారు. సమ్మర్ క్యాంప్ నిర్వాహకురాలు రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నిరుపేదలు నివసించే ప్రాంతమనీ, ఈ సమ్మర్ క్యాంప్ వల్ల పిల్లలకు డబ్బులు కట్టి చదువుకోలేని పేద పిల్లలకు ఎంతో ఉపయోగం జరిగిందన్నారు.ఈ సమ్మర్ క్యాంప్‌లో స్పోకెన్ ఇంగ్లీషు బోధించిన కిరణ్‌కి, మ్యాజిక్ ఎలా చేయాలో పిల్లలకు నేర్పిన రంగారెడ్డికి, క్యాంపు నిర్వహించు కునేందుకు ఇల్లు ఇచ్చిన కుమారికి, పిల్లకు రోజు స్నాక్స్ స్పాన్సర్ చేసిన దాతలకు, ఈ క్యాంపు వచ్చిన గెస్ట్‌లకు అందరికి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ చిల్డ్రన్స్ క్లబ్ నిర్వహణ కమిటీ సభ్యులు కె.బాబు, వై దానియేలు, శ్రీనివాసులు, విజయమ్మ, భావనారాయణ పాల్గొన్నారు.

## పేద ప్రజల పక్షాన పోరాడేదే సిపిఐ



కొనకనమిట్ల, మేజర్ న్యూస్ : పేద ప్రజల పక్షాన,వారి సమస్యల కోసం పోరాడే పార్టీయే సిపిఐ అని మార్కాపురం నియోజకవర్గ కార్యదర్శి అందే నాసరయ్య అన్నారు. గురువారం స్థానిక గుజ్జుల యలమందారెడ్డి స్మారక భవనంలో ఐదవ సిపిఐ మండల మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దళితులు అట్టడుగు వర్గాల వారికి భూములు ఇళ్ల స్థలాలు పంపిణి చేయించడం లో పార్టీ ఎన్నో ఉద్యమాలు చేపట్టిందన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని, రైతులు ఆదుకోవడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. దర్శిలో జూన్ 21 నుంచి 23తేది వరకు జిల్లా మహా సభలు జరుగుతాయని, అధిక సంఖ్యలో సభ్యులు, ప్రతినిధులు హాజరుకావాలని కోరారు. ఆగస్టు నెలలో జిల్లా మహాసభలు జరుగుతాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర రాజకీయాల గురించి విశదీకరించారు. మార్కాపురం పట్టణ సిపి అధ్యక్షులు ఎస్కే ఖాసీం మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడును వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోలుత పార్టీ జెండాను మంగాపురం శాక సహాయ కార్యదర్శి కోటిరెడ్డి ఆవిష్కరించారు. మండల సిపిఐ కార్యదర్శి కోటేశ్వరావు, సహాయ కార్యదర్శి పి. కొండయ్య, నాయకులు సిగినం వెంకటేశ్వర్లు, సి హెచ్ పెద్ద సిద్దయ్య,పి చిన్న,వై.పుల్లమ్మ, వి సుబ్బమ్మ, కప్పరపు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల సమితి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మండలంలో వైభవంగా హనుమత్ జయంతి ఉత్సవాలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో శ్రీరామ భక్తహనుమాన్ జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ముఖ్యంగా మండల కేంద్రమైన త్రిపురాంతకంలోని ప్రధాన రహదారిలో గల శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం, దగ్గుల వారి వీధిలో గల కోదండరామస్వామి ఆలయం పక్కనే వడియ రాజులు నిర్మించిన శ్రీరామ భక్త హనుమాన్ ఆలయంలో వెల్లంపల్లి ప్రధాన రహదారిలో గల ఆలయం వద్ద మేడపి విద్యుత్ సబ్‌స్టేషన్ పక్కనే గల ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద గణపవరం తోటలో ఆంజనేయ స్వామి వద్ద భక్తులు సనాతన ధర్మాలను సాంప్రదాయబద్ధంగా వేద పండితులతో మంత్రోచ్ఛారణలతో భక్తులంతా ఉపవాసాలతో స్వామివారికి తమలపాకులతో నిమ్మకాయలతో మినప వడలతో మాలలు తయారుచేసి స్వామివారికి మెడలో వేసి పూల హారాలు వేసి నూతన బట్టలు ధరింపజేసి భక్తి ప్రపత్తులతో ఈ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొందరు స్వామివారికి ఇత్తడి గంటలను సమర్పించారు మరికొందరు స్వామివారిని దర్శించవచ్చును భక్తులకు మజ్జిగ వడపప్పు పానకం పంపిణీ చేశారు కాగా మహిళలంతా నైవేద్యాలు చెల్లించి వచ్చిన భక్తులకు పంపిణీ చేశారు. మధ్యాహ్నం ఆలయాల వద్ద భక్తులు సహకారంతో స్వామివారి అన్న ప్రసాద పంపిణీ కూడా జరిగింది. ఈ కార్యక్రమాలు మండలంలోని 24 గ్రామపంచాయతీలలో శ్రీరాము భక్త హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరగటం చెప్పుకోదగిన విశేషం భక్తులంతా అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జీవ వైవిధ్యంతోనే మానవ మనుగడ



ఒంగోలు, మేజర్‌న్యూస్: మానవుడు తన జీవన విధానంలో జీవ వైవిధ్యంను అనుసరించడం ద్వారానే మానవ మనుగడ సాధ్యమవుతుందని పర్యావరణ పరిరక్షణ సంస్థ చైర్మన్ జి.వీరభద్రా చారి పేర్కొన్నారు. గురువారం ప్రపంచ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మానవుడు ఆడవుల నరికివేత, జంతువులను వేటాడుట, నదులు వాటి ఉనికికి భంగం కల్గించుట ద్వారా ప్రకృతి ఒడిలో ఉన్న వాస్త పరిస్థితులకు విరుద్ధంగా నడుస్తూ జీవ వైవిధ్యానికి భంగం కలిగిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. జీవవైవిధ్యం కాపాడుకోవడంలో ప్రజలు తమకు తాముగా ముందుకు రావాలని, ప్రభుత్వాలకూడా తమ బాధ్య తగా చిత్త శుద్ధితో పని చేయాలన్నారు. జీవ వైవిధ్య లోపం మానవ మనుగడకి ప్రమాదమన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ సంస్థ సభ్యులు అమన్, అజయ్ భువన, ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శాఖా గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం



మార్కాపురం రూరల్, మేజర్ న్యూస్: స్థానిక శాఖ గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే కథలు చెప్పించుట, పుస్తకములు చదివించుట, చిత్రలేఖ నము, చదరంగం నేర్పించుట, వివిధ రకాల ఆటలు ఆడించుట జరిగినది. ఈ నెల 24, 25వ తేదిలు రెండు రోజులు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యాన చేతివ్రాత శిక్షణ నిర్వహించబడును. ఈ అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు ఉపయోగించుకోవా లన్నారు. ఈవేసవి సెలవులలో ప్రతిరోజు గ్రంథాలయంను ఉపయోగించుకోవాలని గ్రంథపాల కులు జి.వి.శివారెడ్డి తెలియచేశారు.

## వైఎస్ షర్మిలమ్మ అక్రమ అరెస్టు సిగ్గు చేటు

### - కాంగ్రెస్ నగర అధ్యక్షులు తురకపల్లి నాగలక్ష్మి -



ఒంగోలు, మేజర్‌న్యూస్ : విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు మద్దతుగా కొనసాగుతున్న పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మ రెడ్డి ఆమరణ దీక్షను కూటమి ప్రభుత్వం భగ్నం చేయడం సిగ్గు చేటు అని కాంగ్రెస్ పార్టీ ఒంగోలు నగర అధ్యక్షురాలు తురకపల్లి నాగలక్ష్మీ గురువారం పత్రికా ప్రకటన ద్వారా ధ్వజమెత్తారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల పక్షాన పోరాడుతున్న టువంటి కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల దీక్షను భగ్నం చేసి రాష్ట్ర ప్రభుత్వం ఏం సాధిస్తుందని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేడు పరిపాలిస్తున్నటువంటి కూటమి ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తే ప్రశ్నించే గొంతులను అనగదొక్కి అరెస్టులు చేయటమే కోటమే ప్రభుత్వం నేర్చుకున్నట్లు ఉందని ఎద్దేవా చేశారు.